నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com



సామాజిక వర్గ పరిధిలో కేసుల పరిష్కార ప్రయత్నం జరగాలి

● వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి:

కుటుంబం సమాజంలోని వ్యక్తుల మధ్య వచ్చే వివిధ తగాదాలను పరిష్కరించే ప్రయత్నం సామాజిక వర్గ స్థాయిలోనే జరగాలని, అది కుటుంబానికి, సమాజానికి మేలు చేస్తుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ అన్నారు. వివాదాలను పోలీస్ స్టేషన్, కోర్టుల దాకా తీసుకవెళ్లినట్లయితే వ్యక్తుల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని, ఇది సమాజానికి హానికరమన్నారు. ఈవిషయంలో సామాజిక వర్గాలకు సంబంధించిన పెద్దలు పోషించవలసిన పాత్రను గురించి చర్చించటానికి వచ్చే శనివారం రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే ఈకార్యక్రమానికి అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ మీడియేటర్లు హాజరు కావాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్‌గౌడ్ ఎం.రమేష్ బాబు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన కమ్యూనిటీ మీడియేటర్లు పాల్గొన్నారు.

ఇతరులపై తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

● ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు చందర్‌రావు, సాంబయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఇతరులపై తప్పుడు ప్రచారం చేస్తూ ఎంసీపీఐ(యూ) పార్టీని ఎంతో కాలం నిలబెట్టలేరని ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్యలు అన్నారు. బుధవారం నగరంలోని వెంకట్రామ జంక్షన్ సమీపంలోని ఎంసిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందర్‌రావు, సాంబయ్యలు మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఐక్యత కోసం పనిచేస్తున్నామని చెబుతూ పార్టీని ముక్కలుగా చేసుకుంటూ ఇతరులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంసీపీఐ(యూ) నాయకులపై మండిపడ్డారు. ఓంకార్, బీఎస్‌రెడ్డి పేర్లు వాడుకోవద్దని చెబుతున్న మీరు నర్సంపేట, వరంగల్ నగరాలలో ఓంకార్ విజ్ఞాన కేంద్రాలు, కాంస్య విగ్రహాలు నిర్మిస్తామని చెప్పి లక్షలాది రూపాయలు వసూలు చేసి కాజేయడంతోపాటు భూపాలపల్లి ఏటూరునాగారంలోని లక్షల విలువ చేసే పార్టీ ఆస్తులను ఇతరులకు అప్పచెప్పారని మండిపడ్డారు. సమావేశంలో ఎంసీపీఐ నాయకులు జన్ను ప్రభాకర్, సింగిరెడ్డి సాంబయ్య, బాషిపాక రమేష్, బల్నుకూరి నర్సయ్య, బిట్ల సమ్మయ్య అరుణ్, రాకేష్, రాజమౌళి, నాగయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ-పర్వతగిరి



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించిన సందర్భంగా పర్వతగిరి మండల ంలోని ఎనుగల్లు స్థానిక జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో బుధవారం పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు భూక్య రాములు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు లీడ్ లైబ్రరీ పుస్తకాలు అందజేత..

నవతెలంగాణ-నర్సంపేట



మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకులం విద్యార్థులకు లీడ్ లైబ్రరీ, లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు కాసుల రవికుమార్-శోభారాణి దంపతులు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బాలికల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని సూచించారు. పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. జీవితంలో విజయం సాధించిన మహిళామణుల చరిత్రలను అధ్యయనం చేయాలని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. పేదరికాన్ని అధిగమించి విజేతలుగా నిలిచిన ఎందరో మంది విజయగాథలను వివరించారు. కాసుల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన ఈ 250 పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటే త్వరలో మరిన్ని పుస్తకాలను అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో 'బెస్ట్ రీడర్స్' అవార్డును కూడా పాఠశాల విద్యార్థులకు అందిస్తామని ఆమె తెలిపారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు పుస్తకాలను బహుమతిగా అందించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రియ రమ మాట్లాడుతూ ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలకు పుస్తకాలు అందజేసిన రవికుమార్-శోభారాణి దంపతులను అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ అనూష, టీచర్స్ శోభారాణి, సంధ్య, యాకూబీ, జ్యోతి, అశ్విని, రవళి, అలేఖ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీ

● యువకుడు మృతి, మరో ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-నెక్కొండ




అతివేగంగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘనటలో ఓ విద్యార్థి మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన నెక్కొండలో బుధవారం జరిగింది. ఈఘటనలో ఓ విద్యార్థి సాజిద్(16) చనిపోగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండకు చెందిన విద్యార్థి ఎండీ. సాజిద్(16) నెక్కొండలోని ఆదర్శ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. బుధవారం పాఠశాలకు వెళ్లిన సాజిద్ మధ్యాహ్నం సమయంలో స్కూటీ(ద్విచక్ర) వాహనం టీఎస్ 24హెచ్ 1240పై నెక్కొండకు వస్తున్నాడు. అదే నెక్కొండ మండలం వెంకటాపురంకు చెందిన యువకులు చిన్నబోయిన సంతు, మరో యువకుడు ఇద్దరు ద్విచక్రవాహనం టీజీ 24 ఏ 0692 పై నెక్కొండ నుండి వెంకటాపురం వెళుతున్నారు. ఈ క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో సాజిద్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సాజిద్‌ను ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతిచెందినట్లు ఎస్సై చెప్పారు. సంతు అనే యువకుడు అజాగ్రత్తగా వాహనం నడపడంతో తన కుమారుడు మరణించాడని మృతుడి తండ్రి మదార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. యువకుడి మృతితో నెక్కొండలో విషాదచాయలు అలుముకున్నాయి. సాజిద్‌ను గుద్దిన వెంకటాపురంకు చెందిన యువకులు మైనర్‌లు చెబుతున్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం

● బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరమని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు కాశిబుగ్గ కాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని సీపీని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు రజిత, నస్రీన్ ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, యేర్షద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

● వరంగల్ ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళ పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తూ ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య కోరారు. బుధవారం వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సత్యం పలుగుల, జనరల్ మేనేజర్ గుణానంద్, గామి డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ కోడం రమేష్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి అనేక వెసులుబాటు కల్పిస్తూ వివిధ పథకాల ద్వారా నిధులు మంజూరు చేస్తూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు పాటుపడుతున్నాయన్నారు. అదేవిధంగా బ్యాంకులు తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు



ఎలాంటి సెక్యూరిటీ లేకుండా నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు, మహిళా సంఘాలకు, ఇతరులకు రూ.5కోట్ల వరకు వివిధ స్కీంల ద్వారా కోలాటారల్ సెక్యూరిటీ లేకుండా కల్పిస్తున్న ఋణ సదుపాయాలు వడ్డీ రాయితీలు మొదలగు వాటి గురించి వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సాధికారతకు ప్రోత్సాహకరంగా రుణ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక క్రమశిక్షణకు కుటుంబ బాధ్యతలకు మారుపేరుగా ఉంటారని వారికి తగిన విధంగా వెసులుబాటు కల్పిస్తూ పారిశ్రామిక నారిశక్తి ఇతర పథకాల ద్వారా తగిన తోడ్పాటు అందించాలని కోరారు. ఈసందర్భంగా ఎంపీ కడియం కావ్య, చాంబర్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వివిధ స్కీంల లబ్ధిదారులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రుణ సదుపాయ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఎంపీ కడియం కావ్య, బ్యాంకు అధికారులు గుణానంద్ గామి, సత్యంలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మొగిలి చంద్రమౌళి, మాడూరి వేద ప్రకాష్, అల్లే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం



● మొదటి రోజు 267 మంది గైర్హాజరు

● ఒక్క విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. బుధ వారం జిల్లా పరీక్షల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని పలు కళాశాలల్లో నిర్వహించబడుతున్న ప్రథమ సంవత్సరం పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. నగరంలోని లాల్ బహదూర్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్‌ఝా, ఏసీపీ నందిరాంనాయక్, సీఐ గోపీలు సందర్శించారు. ప్రతి గదిలో విద్యార్థుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఇంటర్ బోర్డు షెడ్యూల్ ప్రకారం పరీక్షల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కన్వీనర్ వారికి వివరించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితిలో అనుమతించకూడదని, ఇంటర్ బోర్డులో కమాండ్ కంట్రోల్ రూం ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న పర్యవేక్షణను తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నీరు, గాలి, వెలుతురు, డ్యూయల్ డెస్కులు తదితర అన్ని సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ద్వితీయ భాష తెలుగు,హిందీ, సంస్కృతం, అరబిక్ తదితర భాష, ఒకేషనల్ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా జనరల్ మొత్తం 5372 విద్యార్థులకు గాను, 5175 విద్యార్థులు హాజరయ్యారు. 197 విద్యార్థులు గైర్హాజరైనారు. ఒకేషనల్ మొత్తం 894 విద్యార్థులకు గాను, 824 విద్యార్థులు హాజరయ్యారు. 70 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. లాల్ బహదూర్ కళాశాలలో సంస్కృతం సబ్జెక్టు రాస్తున్న ఒక విద్యార్థిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదైనట్లు తెలిపారు. ఈసందర్భనలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మల, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.



నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్ట్ చేశారు. వీరి నుండి సుమారు సుమారు రూ.34 లక్షల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లు నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పిల్ల నాగ వెంకట రంగా రావు, ముద్దంగుల ఆదిత్య, కాట్రగౌడ భాస్కర్‌రెడ్డి, పిట్ల నవీన్, దూదిమెట్ల శ్రీధర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమాన స్పదంగా ఒక కారు తనిఖీ చేయగా ఆకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన కాట్రగౌడ భాస్కర్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తు న్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్‌లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోదాంపై దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు గడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు, గడ్డి మందుల లేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, టాస్క్‌ఫోర్స్, వరంగల్ ఏసీపీలు మధుసూధన్, నందిరాంనాయక్, టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ ఇన్స్‌పెక్టర్లు సార్ల రాజు, గోపి, ఎస్సైలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఎఎవో సల్మాన్ పాషా, కానిస్టేబుళ్ళు సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్‌లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అభినందించారు.

మాటమార్చిన ఎస్‌బీఐ బ్యాంకర్లు..

● మా బంగారం మాకు కావాలి

● ఆందోళనకు దిగిన బాధితులు

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలో చోరీకి గురైన ఎస్‌బీఐ బ్యాంకులో బంగారం పోగొట్టుకున్న ఖాతాదారులు బుధవారం ఆందోళనకు దిగారు. గత సంవత్సరం నవంబర్ 19న ఎస్‌బిఐ బ్యాంకులో చోరీ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనగా మారింది. పక్కా ప్రణాళికతో బ్యాంకులో దోపిడీ చేసి 19 కిలోలకు పైగా బంగారాన్ని యూపీ, మహారాష్ట్రకు చెందిన దుండగులు దోపిడీ చేశారు. పోలీసులు కేసును ఛాలెంజ్‌గా తీసుకొని దొంగతనానికి పాల్పడిన వారిలో కొంతమందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి వారి నుండి రెండు కిలోల 520 గ్రాముల బంగారాన్ని మాత్రమే స్వాధీనం పరుచుకున్నారు. మిగితా బంగారాన్ని పోలీసులు రికవరీ



చేయలేకపోయారు. బ్యాంకు దొంగతనం జరిగి మూడు నెలలు దాటినప్పటికీ బాధితులకు పోగొట్టుకున్న బంగారానికి విలువ కట్టివ్వకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 496 మంది బాధితులను బ్యాంకు చుట్టూ అధికారులు తిప్పిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా బంగారం మాకు ఇవ్వకుండా బ్యాంక్ అధికారులు అలసత్వం వహిస్తున్నారని బ్యాంకు అధికారుల తీరుతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల క్రితం బంగారం విలువ కట్టిస్తానని చెప్పి, నేడు బంగారంలో తరుగు పేరుతో కోత విధిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. పోయిన బంగారానికి తరుగు పేరుతో 10 గ్రాముల బంగారానికి ఒక గ్రాము బంగారాని తరుగు పేరుతో తీసేసి రూ.77710/- డబ్బులు చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఇలా అయితే తమకు చాలా నష్టం జరుగుతుందని, మా బంగారానికి మార్కెట్ ధరను చెల్లించాలని బ్యాంకు ముందు బాధితులు నిరసనకు దిగారు. ఇప్పటికైనా అధికారులు, స్పందించి తమకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటున్నారు. బ్యాంక్ అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి

● ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో ప్రతి గ్రామంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలు ఎవరూ కూడా తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామంలో ఉన్న బోర్లు అన్ని కూడా పని చేసేలా చూడాలని, అవసరమైతే వ్యవసాయ బావులు అద్దెకు తీసుకుని నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని నర్సరీలలో షెడ్‌నెట్ లు వేయాలని అన్ని బ్యాగులలో నారు లేదా విత్తనాలు ఉండాలని ఆదేశించారు. ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శులు యాకూబ్ నాయక్, సదానందం, రఘు, అశోక్, మెయిన్, సుమన్,సరిత, రమాదేవి, దివ్య చైతన్య , అరుణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయానికి విగ్రహాల వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి బుధవారం గోపనపల్లికి చెందిన గుండా శ్రీశైలం- శోభారాణిల కొడుకు, కోడలు గుండా రాజేంద్రప్రసాద్-మౌనికలు ఆలయ పునర్నిర్మాణానికి శ్రీరాముడు-సీతాదేవి, లక్ష్మణుడు, హనుమాన్ ఉత్సవ విగ్రహాలను వితరణ చేశారు. ఆలయానికి గోపురం మీద, గణపతి గోపురం మీద పంచలోహాలతో కూడిన కలషాన్ని అందించారు. అలాగే ఆలయానికి రూ.70,116లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

● డీసీపీ రాజమహేంద్రనాయక్

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రజలను మోసం చేయడానికి గతంలో ఇంటి దొంగతనాలకు పాల్పడేవారని, ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సైబర్ నేరగాళ్లు సులువైన మార్గాల్లో డబ్బు సంపా దించాలని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, ఈ మోసాలపై విద్యార్థులు యువత అప్రమత్తంగా వ్యవహరించాలని డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జనగాం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ మహేంద్రనాయక్ హాజరై సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ వినియోగం, జాగ్రత్తలు, సైబర్ నేరాలు మోసాలపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిదీ మొబైల్ ఫోన్ తోనే లింకు ఉండడంతో బ్యాంక్ అకౌంటు, పాన్ కార్డు, పెన్షన్, వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మొబైల్ నెంబర్‌ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు ఏదో ఆశ చూపి లింకులు పంపుతున్నారని, లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. సైబర్ నేరాలతో పాటు ర్యాగింగ్, మత్తు పదార్థాలు వంటి తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యత ఆ కుటుంబంలోని విద్యార్థినిలు తీసుకోవాలన్నారు. ఏటీఎం, పిన్ నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు ఫోన్‌లో ఎవరు కోరిన వారికి వివరాలు తెలుపరాదన్నారు. ఇంటర్నేషనల్ ఫోన్ కాల్ వస్తే లిఫ్ట్ చేయొద్దన్నారు. ఏమైనా అనుమానం కలిగినా 1930 లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, సైబర్ పోర్టల్ సేవలు పొందాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య, వర్ధన్నపేట సీఐ కె.శ్రీనివాసరావు, ఎస్సై చందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్ద ఫ్రెండ్స్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ బుధవారం ప్రారం భించారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో భరత్‌రెడ్డి, ఓర్సు వెంకన్న, బిట్ల మనోహర్, ఫ్రెండ్స్ ట్రావెల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా.. స్వయం పరిపాలన కార్యక్రమం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పరిధి పైడిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు కార్యక్రమ ముఖ్య అతిథి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పీజీహెచ్ఎం టి.వెంకన్న చేతుల మీదుగా రైటింగ్ ఎగ్జామ్ ప్యాడ్ లను అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, కృష్ణమూర్తి, పద్మ, వసంత, శ్రీను, అనిత, పాఠశాల ఓఎస్ ఆనంద్ తదితరులు పాల్గొ న్నారు.

దారి తప్పిన విద్యార్థిని పరీక్ష కేంద్రానికి తరలించిన పోలీసులు

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రారంభం కావడంతో మడికొండలో ఉన్న టీజీఎస్‌డబ్ల్యూఆర్‌జెసి కాలేజీ నందు మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తుండగా బుధవారం ఉదయం సుమారు 8:50 గంటలకు ఒక విద్యార్థి దారి తప్పి మడికొండ పరీక్ష కేంద్రం వద్దకు వచ్చి అటు ఇటు చూస్తుండడం గమనించిన ఇన్‌స్పెక్టర్ కిషన్ అతడిని వివరాలు అడుగగా అతని పేరు నేతావత్ బాలాజీ ప్రస్తుతం సిగ్మా జూనియర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడని తెలిపినాడు. అతని పరీక్ష కేంద్రం వివరాలు చూడగా కాజీపేట్ లో ఉన్న క్షేత్ర జూనియర్ కాలేజీ అని తెలుసుకుని వెంటనే అతడిని హెడ్ కానిస్టేబుల్ రామ్ చందర్ సహాయంతో సకాలంలో సెంటర్ పరీక్షా కేంద్రానికి చేర్చారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసుల చేసిన సహాయం పట్ల హర్షం వ్యక్తపరిచారు.

ఉపాధిపనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-దామెర



గ్రామాల్లో జాబ్‌కార్డు కలిగిన వారందరూ ఉపాధిహామీ పనుల్లో పాల్గొనాలని ఎంపీడీవో గజ్జల విమల అన్నారు. బుధవారం పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. తక్కలపాడులో చేపడుతున్న ఫారంఫండ్స్ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ మంది కూలీలతో కాకుండా ఎక్కువ మంది కూలీలు హాజరై పనులు చేసేటట్లు చూడాలని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. ఒగ్లాపూర్ గ్రామంలో జరుగుచున్న ఎస్సీరైతుల భూమి అభివృద్ధి పనులను పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు కూలి రేట్లపైన పని ప్రదేశంలో జరుగుతున్న సౌకర్యాల మీద వారికి అవగాహన కల్పించారు. దమన్నపేటలో కూలీలు తక్కువగా హాజరవుతున్నందున పక్క గ్రామంలోని ఫార్మేషన్ రోడ్డుపనులకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామాల్లో గల నర్సరీలను సందర్శించి వేసవి తీవ్రతఎక్కువగా ఉన్నందున రోజు నీటిని అందించాలని ఖాళీ బ్యాగుల్లో విత్తనాలను నాటాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో శారద, ఫీల్డ్‌అసిస్టెంట్లు కుమారస్వామి, శంకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురికి సమాజసేవ శిక్ష

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురు వ్యక్తులకు కోర్టు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధించింది. కాజీపేట్ ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ పీ.నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం కలకొట్ల కళ్యాణ్, గోవిందారాజు, గన్నారపు శివకుమార్, కన్నెబోయిన నాగరాజు, జరుపుల బాలు అనే వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతూండగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వాహనదారులను కాజీపేట్ ట్రాఫిక్ పోలీసులు పరీక్షించగా వాహనదారులు మద్యం సేవించినట్లుగా నిర్ధారణకావడంతో వారిని బుధవారం రెండవ తరగతి కోర్టు న్యాయమూర్తి కె.రాజశేఖర్‌రెడ్డి ఎదుట కాజీపేట్ ట్రాఫిక్ కోర్టు కానిస్టేబుల్ బి.కుమార్ హాజరు పరచగా వాహనదారులు సేవించిన మద్యం మోతాదును పరిశీలించిన న్యాయమూర్తి మద్యంసేవించి వాహనం నడపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరు వాహనదారులను రెండు రోజులు సమాజ సేవ చేయాలని తీర్పు ఇవ్వడంతో తీర్పును అనుసరించి స్థానిక కాజీపేట్ సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ఎదుట హాజరు పరిచారు.

చెక్‌డ్యాం నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్క్యూసీ

నవతెలంగాణ-దామెర



మండలంలోని పసరుగొండలో చెక్ డ్యామ్ నిర్మాణ ప్రదేశాన్ని బుధవారము ఎస్క్యూసీ ఓ.పుష్పలత పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్‌డ్యామ్ నిర్మాణానికి ఈ ప్రదేశం అనువుగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డిటిసి శ్రీధర్, ఎంపీడీవో గజ్జల విమల, ఏపీవో శారద, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కేయూ హాస్టల్స్ జేడీ డాక్టర్ సంజీవ్‌కి సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీలోని స్పోర్ట్స్‌హాస్టల్ ఫార్మసీ హాస్టల్ జాయింట్ డైరెక్టర్గా నియమకమైన ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్‌మెంట్ ఇంచార్జీ హెడ్ డాక్టర్ టి.సంజీవ్‌కు బుధవారం యూనివర్సిటీ కళాశాలలోని సోషల్‌సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ దామెర బిక్షపతి, డాక్టర్ పుల్లా రమేష్ , జరుపుల చందులాల్, డాక్టర్ దేవేంద్రచారి, డాక్టర్ తిరునాహరి శేషు, డాక్టర్ లక్ష్మీనారాయణ, హరికుమార్, డాక్టర్ ఐలేష్‌లు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నయీంనగర్



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా అదనపు కలెక్టర్ వడ్డేపల్లిలోని ఎస్సార్ జూనియర్ కళాశాల, నారాయణజూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు. ఈ రెండు కేంద్రాల్లో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షాకేంద్రాల్లో ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సంబంధించిన అంశాలపై పలు సూచనలు చేశారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-నడికూడ

విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కౌకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన బాలల బాలికలను పురస్కరించుకుని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థుల్లో దాగి ఉన్న సజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని హెచ్‌ఎంలు విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, ఉపాధ్యాయులు రమేష్,మనోహర్, లావణ్య, సునీత, సఫియాబేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-వేలేరు

చిన్న పిల్లలకు టీకాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా డీఎంఅండ్ హెచ్‌ఓ అప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేలేరు, మండలంలోగల ఎర్రబెల్లి, పీచర, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఉపకేంద్రాలలో పిల్లలకు టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం కుటుంబ ఆరోగ్య శాఖ కమీషనర్ ఆదేశాల ప్రకారం అసమక్రమిత వ్యాధుల-బీపీ, షుగర్, రే స్క్రీనింగ్ పరీక్షలు ఈ నెల 31 వరకు తమ పరిధిలోగల 30 ఏళ్ల పైబడిన వారి చేయాల్సి ఉన్నందున, వారి, వారి టార్గెట్ వివరాలను అడిగి తెల్సుకున్నారు. వేలేరు పిహెచ్ సిని సందర్శించి చికిత్స పొందుతున్న వారితో, మాట్లాడి వైద్య సౌకర్యల గురించి, మరొకమారు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీఎంహెచ్‌ఓ వెంట డాక్టర్లు గోపి, మేఘన , సూపెర్వైసర్ రామ్మోహనరావు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. ఆత్మకూర్ ప్రభుత్వం కళాశాల ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో మండలంలోని కేజీబీవీ, మైనార్టీ, సోషల్ వెల్ఫేర్, జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 165 విద్యార్థులు హాజరు కావలసి ఉండగా బుధవారం మొదటి రోజు 162 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముగ్గురు గైర్హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెంట్ డాక్టర్ పి.విజయ్ మోహన్ తెలిపారు.

ప్రతీహామీ నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తా

- అభివృద్ధిలో ప్రజలు సహకారం అందించాలి
- పనుల్లో జాప్యం ఉంటే చర్యలు తప్పవు
- డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాడు ఎన్నికల ముందు చేసిన పాదయాత్రల్లో నియోజవర్గ వ్యాప్తంగా పర్యటించని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి 8వ డివిజన్ ఇందిరానగర్, టైలర్ స్ట్రీట్‌లలో పర్యటించారు. హనుమకొండ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్థానిక దుకాణ సముదాయాల యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన చేపడుతామని చెప్పారు. టైలర్ స్ట్రీట్‌లో ఉన్న సైడ్‌డ్రైన్ సమస్యను పరిశీలించి వెంటనే అంచనా వేయాలని అధికారులను కోరారు.అంతర్గత రోడ్లు పూర్తిగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.పర్యటనలో చాలా చోట్లలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను చూసిన ఎమ్మెల్యే వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. మురికి కాలువల్లో పేరుకుపోయే చెత్తపై అసహనం వ్యక్తంచేశారు. 10వ డివిజన్ వైశ్రాయ్ రోడ్డుపై నిర్మాణం జరుగుతున్న డ్రైన్‌బ్రిడ్జి పనులను పరిశీలించారు. పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. టైలర్ స్ట్రీట్ నుండి సుధానగర్ వెళ్లే రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తానని ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే పనులను ప్రారంభిస్తామని చెప్పారు.నాలాల విస్తరణ,అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు.వర్షాకాలంలో నీటమునిగే ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే వెంట నే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఇంద్రానగర్ లో అంబేద్కర్ భవన్ నిర్మాణం మరియు ప్రహరీ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వారివెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లు,నకిలీ పురుగుమందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టుచేసిన వారి వివరాలు పిల్ల నాగవెంకట రంగారావు కుషాయిగూడ, హైదరాబాద్, ముద్దంగుల ఆదిత్య లక్ష్మీకాపూల్, హైదరాబాద్, కాట్రగౌడ భాస్కర్ రెడ్డి కురుగోడు, బళ్లారి జిల్లా, కర్నాటక రాష్ట్రం. పిట్ల నవీన్ హైదరాబాద్, దూదిమెట్ల శ్రీధర్, ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనిఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకరైన కాట్రగౌడ భాస్కర్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిన్నటిరోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు



బెయర్,టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కొనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు గడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లేబుల్స్ స్వాధీనం చేసుకున్నారు.

ఈ నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, టాస్క్‌ఫోర్స్ వరంగల్ ఏసీపీలు మధుసూధన్, నందిరాంనాయక్, టాస్క్ ఫోర్స్, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్లు సార్ల రాజు, గోపి, ఎస్.ఐలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళ్ళు సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్ లను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం

- ట్రైనీ ఐపీఎస్ మనన్‌భట్

నవతెలంగాణ-దామెర

విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని దీంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని ట్రైనీ ఐపీఎస్ మనన్ భట్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలో దామెర జెడ్పీహెచ్‌ఎస్‌లో సైబర్ జాగృతి దినోత్సవం సందర్భంగా సైబర్‌నేరాలు, మాదకద్రవ్యాల వినియోగంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో దామెర పోలీస్‌స్టేషన్‌లో శిక్షణలో ఉన్న ఐపీఎస్ మనన్‌భట్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఆశ చూపించి డబ్బులు తస్కరిస్తున్నారని జాగరూకత తో ఉండాలన్నారు. యువత



మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వాడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు.తల్లిదండ్రులు తాము సాధించలేని వాటిని తమ పిల్లలు సాధించాల నే కోరికతో ఉంటారని ఆ విధంగా చదివిస్తారన్నారు తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని పిల్లలు నిలబెట్టాలన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయరాదని సమయం విలువ తెలుసుకొని ప్రతి విద్యార్థి నడుచుకో వాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు పెద్దవారిని గౌరవించాలని చెడు వ్యసనాల బారిన పడవద్దు అన్నారు విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్టును విద్యాపరమైన విషయాలకు మాత్రమే పరిమితం కావాలన్నారు. విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రులకు పెద్దవారికి అవగాహన కల్పించాలన్నారు.

బ్యాంకు లావాదేవీలు చరవాణి లావాదేవీలు వంటివాటిపై పూర్తిస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత నియమాలు డ్రైవింగ్‌లైసెన్స్ కలిగిఉండడం హెల్మెట్‌ను విధిగా ధరించడం వంటి వాటిపై తల్లిదండ్రులకు చెప్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూలో నేషనల్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయంలో నేషనల్ యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ భారతదేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కేయూలో కమిటీ హాల్ ఆవిష్కరించారు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు నేషనల్ యూత్ పార్లమెంట్ జిల్లాస్థాయి కార్యక్రమంలో మాట్లాడుతూ యువత తమ మేధాశక్తిని ఉపయోగించి దేశాన్ని ప్రపంచస్థాయిలో ముందుకు తీసుకెళ్లేలా కృషి చే యాలని సూచించారు. 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువత అందరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, ముందుగా మై భారత్ పోర్టల్‌లో మార్చి 9 లోపు రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మైభారత్ పోర్టల్ వెబ్‌సైట్‌ను సందర్శించండి. పోర్టల్‌లో కొత్తగా రిజిస్టర్ చేసుకోవడానికి వివరాలను



నమోదు చేయండి. 'వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూయు' అనే అంశంపై 1 నిమిషం నిడివి కలిగిన వీడియోను తయారు చేయండి. ఈ వీడియోను మార్చి 9లోపు మైభారత్ పోర్టల్‌లో అప్లోడ్ చేయండి. అనంతరం స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుంది, ఇందులో ఉత్తమ వీడియోలను ఎంపిక చేస్తారు. ఎంపికైనవారు జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ పోటీలకు అర్హతపొందుతారు.

జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ వివరాలు ఈనెల 12,13 సెనేట్ హాల్, కాకతీయ విశ్వవిద్యాలయం, భోజనం వసతి విశ్వవిద్యాలయం ద్వారా అందించబడతాయి. జిల్లాలో 10మంది ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ, యూత్ పార్లమెంట్‌కు పంపబడతారన్నారు. అక్కడ నుంచి మరింత ప్రతిభ గల ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి, జాతీయస్థాయి యూత్ పార్లమెంట్ కోసం ఢిల్లీకి పంపించడం జరుగుతుంది. మరిన్ని వివరాల కోసం సీనియర్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు వికాస్ 76609 39019, శ్రీజ 63033 50918 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ రాంచంద్రమ్, ప్రిన్సిపాల్ టి.మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ కె.మమత, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, నెహ్రూయువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రాధిక, సుజాత, సునీతపాల్గొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అధికారులు సూచించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-దామెర

మండలంలోని పులకుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయంపాలన దినోత్సవంజరుపుకున్నారు. విద్యార్థిని అలేఖ్య ప్రధానోపాధ్యాయులు, నిఖిలేష్ పీఈటీ, శివనాగ చైతన్యలు అటెండర్, నందిని, నందన, గణేష్ మనిష్, ఆదిత్య, సిద్ధార్థ ఉపాధ్యాయులుగా తమ పాత్రలకు జీవం పోశారని నేటి విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించడం విద్యార్థులకు పాఠాలు బోధించే క్రమంలో గల సాధక బాధకాలను వారు అర్థం చేసుకొని పాత్రలలో జీవం పోసారని పలువురు ఉపాధ్యాయులు వారిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, రామాచారి, రాజేందర్,



రవీందర్,రమాదేవి, అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తీసుకున్న చర్యలపై పోలీసు కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీపీ సూచనలు చేశారు.

ఈనెల 21 నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు

- జిల్లాలో 67 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

నవతెలంగాణ-సుబేదారి



ఈనెల 21 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలి పారు. మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతాయని, పరీక్ష వేళలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటాయన్నారు. కాంపోజిట్ కోర్స్ పరీక్షల సమయం మధ్యాహ్నం 12:50 గంటలకు వరకు ఉంటుందన్నారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలకు ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్నిఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు డీఈవో వెల్లడించారు. పదో తరగతివార్షిక పరీక్షల నిర్వహణ తేదీలను, పరీక్ష జరిగే సమయాన్ని తెలియజేశారు.

కేయూలో సైక్లింగ్ పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయవిశ్వవిద్యాలయం నిర్వహించిన సైక్లింగ్ పోటిలను విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య సమక్షంలో వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కాలేజీకి చెందిన మహమ్మద్ హబీబుద్దిన్, హనుమకొండ అరుణోదయ కాలేజీకి చెందినా ఎస్.రాకేశ్, మాస్టర్‌జీ కాలేజీకి చెందిన మహమ్మద్ రీయాజ్, కిట్స్‌కాలేజీకి చెందినా సంజీవ్, లోకేష్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన జి.రాజకృష్ణ ఉన్నట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను భవిష్యత్‌లో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఎస్‌ఆర్‌ఎస్‌పీ కెనాల్‌పై ముళ్ల పొదల తొలగింపు

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని కౌకొండ గ్రామంలో ఊరుమధ్యలో నుండి ఎస్‌ఆర్‌ఎస్‌పి కెనాల్ ఉంది. కెనాల్‌లో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి చెత్తచెదారం నిలిచిపోయి దుర్వాసన వస్తూ, దోమల బెడదపెరిగి గ్రామస్తులు అనారోగ్య బారిన పడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కెనాల్‌కు ఇరువైపులా ముళ్ళపొదలు అల్లుకుపోయి రైతులు, గ్రామస్తులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనిపై 'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురించిన కథనానికి ఎస్‌ఆర్‌ఎస్‌పీ ఏఈ రంజిత్ స్పందించి కెనాల్ కు ఇరువైపులా అల్లుకుపోయిన ముళ్లపొదలను తొలగించారు. అలాగే కెనాల్ లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడానికి ఈజీఎస్ నుండి తొలగిస్తామని ఎస్సారెస్పీ ఏఈ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-పరకాల



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ముగిశాయి. పరకాల సబ్ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, పరకాల మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలతో పాటు ఎస్వీ జూనియర్ కళాశాలలో పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 165 మంది విద్యార్థులకు 162 మంది హాజరయ్యారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా, పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 311 మంది విద్యార్థులు హాజరుకుగాను 296 మంది హాజరయ్యారు. 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎస్వీ జూనియర్ కళా శాలలో నిర్వహించిన పరీక్ష సెంటర్‌లో 310మంది విద్యార్థులకు గాను 2008 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 23 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా పరకాల సబ్‌డివిజన్ పరిధిలో మూడుపరీక్ష కేంద్రాల్లో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 786 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 745 మంది హాజరయ్యారు. 41 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డిఐఎఈ అధికారులు తెలిపారు.

హంటర్‌రోడ్డులో అక్రమ కట్టడాల కూల్చివేత

నవతెలంగాణ-నక్కలగుట్ట



హనుమకొండ జిల్లా హంటర్‌రోడ్డు సర్వేనెంబర్ 125/సి లోని 2000 గజాల అక్రమ నిర్మాణాలను జీడబ్ల్యుఎంసీ అధికారులు నేలమట్టం చేశారు. వివరాల్లో వెళితే హంటర్‌రోడ్‌లోని తమ పూర్వికుల నుండి వారసత్వంగా సంక్రమించిన స్థలంలో నంబూరి చారుమతి విశ్వేశ్వరరావు అనే వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని జీడబ్ల్యూఎంసి అధికారులకు మంద యాకూబ్ 2022 నవంబర్17న ఫిర్యాదు చేసి రెండేళ్లకు పైగా జీడబ్ల్యూఎంసీ చుట్టూ తిరుగుతూ న్యాయం చేయాలని అభ్యర్థించగా చివరకి 2022 లో ఇచ్చిన ఫిర్యాదుపైచర్యలు తీసుకోవాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్‌కి 2025 ఫిబ్రవరి 5న మందయాకూబ్ మరోసారి విజ్ఞప్తిచేశారు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేసిన ఉన్నతాధికారులు నంబూరి చారుమతి విశ్వేశ్వరరావు అక్రమనిర్మాణాలు నిజమేనని తేల్చి, అక్రమకట్టడాలను ఫిబ్రవరి 25 లోపు నేలమట్టం చేయాలని జీడబ్ల్యూఎంసీ అధికారులు ఆదేశాలు జారీచేశారు. జిడబ్ల్యూఎంసి ఉత్తర్వులను రద్దు చేయాలని నంబూరి చారుమతి హైకోర్టును ఆశ్రయించినా ఆమెకు ఊరట దక్కలేదు దీంతో జిడబ్ల్యూఎంసి సిబ్బంది బుధవారం అక్రమకట్టడాలను కూల్చివేశారు.

హంటర్‌రోడ్‌లో సర్వే నంబర్ 125/సీలో గల భూమిని పలు సందర్భాల్లో ప్రముఖ వ్యక్తులతో మధ్య వర్తిత్వం ద్వారా ఎంత డబ్బులు కావాలంటే ఇస్తామని బదులుగా భూమి ఇవ్వాలని సంప్రదించగా వారసత్వం గా వస్తున్న భూమిని ఎవరికి విక్రయించనని మందకృష్ణ మాదిగ తెలిపారు.

తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మంటలు

మంటలను ఆర్పిన స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఉన్నట్టుండి పొగలతో మంటలు అంటుకున్నాయి. ఆవరణలో చెట్లు ఆకు రాలడంతో గుర్తు తెలియని దుండగులు ఎవరో నిప్పు వేయడంతో మంటలు లేచాయి. పక్క పొంటి ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి గమనించి పోలీసులతో వచ్చి పొగ మంటలను ఆర్పారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేకుంటే ఆఫీస్ లోని కంప్యూటర్లు, ఆఫీస్ బయట ఉన్న వాహనాలు తగలబడి కాలిపోయేవి. స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి గమనించి వెంటనే మంటలను ఆర్పి వేశారు. అధికారులు, వివిధ పార్టీల నాయకులు, మండలంలోని మేధావులు ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని పెను ప్రమాదం తప్పిందని ప్రశంసించారు.

బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ సంబురాలు

నవతెలంగాణ - ములుగు



మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులలో ఉన్న శాస్త్రీయ నైపుణ్యాన్ని వెలికితీయాలనే దృక్పథంతో బుధవారం ములుగు మండలంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో సైన్స్ ఫేర్ నిర్వహించారు.అందులో భాగంగా విద్యార్థులు , వాళ్ళు స్వతహాగా చేసిన ప్రయోగాలు ,తోటి విద్యార్థులను ,వారి తల్లితండ్రులను, అధ్యాపకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి విజ్ఞాన పటిమను స్కూల్ యాజమాన్యం ,అధ్యాపకులు, విద్యార్థుల తల్లితండ్రులు వైజ్ఞానిక కార్యక్రమములో పాల్గొని వారిని అభినందించారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జిఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25% తగ్గింపు వర్తిస్తుంది అని ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితి రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ ఐ లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పగిడిద్దరాజు జాతరను విజయవంతం చేయాలి

ఆదివాసీ నాయకుడు అర్రెం కృష్ణ



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం వనదేవత అయిన సమ్మక్క భర్త పగిడిద్దరాజు ను సరిహద్దు జిల్లా భద్రాది కొత్తగూడెం జిల్లాలోని యాపలగడ్డ గ్రామంలో ఆది వాసి అర్రెం వంశీయుల జరుప ్రకునే పగిడిద్దరాజు జాతరను అంద రూ వచ్చి దర్శించుకుని పగిడిద్దరాజు జాతరను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్, ఆదివాసి జెఎసి నాయకులు అర్రెం క్రిష? అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బుధవారం ప్రారంభం అవుతుందని సమ్మక్క పగిడిద్దరాజుల నాగవెల్లి జాతర నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. బుధవారం నుండి మూడు రోజులు ఘనంగా ఈ జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి రోజు పగిడిద్దరాజును వనం గుట్ట నుంచి గుడికి తీసుకొచ్చి రాత్రి ఎదురుల్లుట చేరుస్తారు అని తెలిపారు. గురువారం వనదేవతను గుట్ట నుంచి తీసుకొస్తారు. దీంతో జాతర ప్రారంభమవుతుంది పలు కార్యక్రమాలు అనంతరం శనివారం ఉదయం దేవతలను గుట్టకు సాగనంపడంతో జాతర ముగుస్తుందని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరకు సరిహద్దు జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం వరంగల్ ములుగు జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి తో పాటు పినపాక భద్రాచలం ఇల్లందు అశ్వరావుపేట ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు అందరూ వచ్చి పగిడిద్దరాజు జాతరను దర్శించుకుని విజయవంతం చేయాలని కోరారు.

మాదిగలకు 11% రిజర్వేషన్ వర్తింపజేయాలి

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జిల్లా ఇన్చా ర్జి అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో డబ్బులతో ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ...ఆగస్టు 1 వచ్చిన తీర్పును అనుసరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి షమీం అత్తర్ తో కమిటీ వేయడం జరిగిందన్నారు. కమిటీ నిర్ణయం మేరకు 15 లక్షలు ఉన్న మాలలు, ఉపకులాలకు 5% పర్సెంట్ రిజర్వేషన్లు 33 లక్షలు ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాలకు 9% రిజర్వేషన్లను ఇవ్వడం పట్ల మందకృష్ణ మాదిగ మరో పోరాటానికి తెరలేపి మాదిగలకు 11% రిజర్వేషన్లు ఇచ్చి ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్లతో లక్షల డబ్బులు వేల గొంతుల నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్యకర్తలతో కళాకారులతో మహా ప్రదర్శన చేయడానికి ఆదేశించడం జరిగిందని దానిలో బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో మహా ప్రదర్శన చేయడం జరిగిందని చంద్రమౌళి తెలియజేసారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ జిల్లా సీనియర్ నాయకులు దోర్నాల సారయ్య, జిల్లా సీనియర్ నాయకులు నేర్పాటి అశోక్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో విజయం సాధించిన గణపురం జట్టు

నవతెలంగాణ-గణపురం



ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర స్థాయి సీనియర్స్ (45 సంవత్సరాల) బాల్ బాడ్మింటన్ టోర్న మెంట్ లో తెలంగాణ రాష్ట్రం నుండి భూపాలపల్లి జిల్లా నుండి గణపురం జట్టు విజయం సాధించినట్లు కెప్టెన్ మామిడి శెట్టి రవీందర్ తెలిపారు. ఫ్రెండ్స్ క్లబ్. చోడవరం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహిం చారు. ఈ క్రీడలకు తెలంగాణ నుండి హైదరాబాద్ జట్టు భూపాల పల్లి నుండి గణపురం జట్టు హాజరయ్యారన్నారు. భూపాలపల్లి జట్టు సభులు అంజత్ పాషా, . సదయ్య . వెంకన్న, శ్రీనివాస్, ఐలయ్య, కుమార్ క్రీడలు ఆడి విజయ సాధించినట్లు తెలిపారు.. విక్షేతలకు ఆంధ్రపదేశ్ రాష్ట్ర చోడవరం ఎంఎల్ఏ సూర్యన నాగ సన్యాసి రాజు. బహుమతిగా షీల్డ్ మరియు నగదు 5000 రూపాయలు నగదు. విజేతలకు అందించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా క్రీడా అధికారి చిత్ర రఘు అభినందించినట్లు తెలిపారు. ఇలాంటి క్రీడలు ఆడి జిల్లాకు మంచి పేరు సంపాదించాలని కోరారు. భూపాలపల్లి 'జిల్లా' వాల్ బాడ్మింటన్ అధక్షులు తిరుపతి, కార్యదర్శి సాంబయ్య, కోశాధికారి, రవిందర్, గణపురం మండల అధ్యక్షులు మోట పోతుల చందర్ గౌడ్. సంతోష్, మల్లేష్, శంకర్, , తిరుపతి, దుర్గయ, రవి, బుచ్చిరెడ్డి, వీర్ల స్వామి హర్షం వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీసీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిరీ?త సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏఎన్ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఉన్నారు.



తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మొత్తం 129 మంది విద్యార్థులకు గాను 118 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యారు. మండల కేంద్రంలో కస్తూర్బా విద్యాలయం (కేజీబీవీ), ఏహెచ్ ఎస్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మొత్తం మూడు కాలేజీల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రంగా అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను డిపార్ట్మెంట్ అధికారి కడారి లక్ష్మయ్య, ఎగ్జామినేషన్ చీఫ్ సూపర్డెంట్ కొమ్మాల సంధ్య పర్యవేక్షిస్తున్నారు. పరీక్షా కేంద్రానికి స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకొని పరిశీలించారు. కాగా పరీక్ష కేంద్రం పరిధిలో భారతీయ శిక్ష స్మ తి (బి ఎన్ ఎస్ ఎస్) 163 సెక్షన్ విధించారు. ఇద్దరి కంటే ఎక్కువ గుమి కూడకుండా నిబంధనలు పాటించారు. స్థానిక పరిసరాల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. మొదటి రోజు ఎలాంటి మాస్ కాపీయింగ్ కేసులు నమోదు కాలేదని వారు తెలిపారు.

మహాదేవ్‌పూర్ : మండలంలోని మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినాయి మొదటి రోజు తెలుగు పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 122 మరియు ఒకేషనల్ 39 విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. కాగా 6 విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బాలు నాయక్ బ ందం కళాశాలను తనిఖీ చేశారు కాగా ఇలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ చంద్ర పలకల ప్రసాద్ డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలిపారు.

ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు
జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలి
పది వార్షిక పరీక్షలకు 3134 మంది విద్యార్థులు
అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్,



రబ్బర్, హల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి ద ష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్‌లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కను కలిసిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర మంత్రి సీతక్క ను హైదరాబాద్ లో బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు ములుగు జిల్లా, భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి సీతక్క వెంటనే సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది.గతంలో మాదిరిగానే బియ్యం డెలివరీలు అయ్యేలా చూడాలని, వేరే జిల్లాలకు బియ్యం డెలివరీలు చేయలేరని పేర్కొన్నారు. అందుకుగాను కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సీతక్క కు క తజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కోశాధికారి మోహన్, రైస్ మిల్లర్లు వాసుదేవ రెడ్డి, ఆరే విజయేందర్, భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి యంసాని సంతోష్, కోశాధికారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చెప్పేవి అన్ని అబద్దాలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాలల అగ్రహానికి గురి కాక తప్పదు
రాష్ట్ర కార్యదర్శిగా దాసరి రమేష్ నియామకం
జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి

నవతెలంగాణ - ములుగు

మంద కృష్ణమాదిగ చెప్పేవి అన్ని అబద్దాలేనని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి అన్నారు. మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం ములుగు జిల్లా కేంద్రం లో విశ్రాంత ఉద్యోగుల భవనం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక బత్తిని లూకాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ విషయంలో మంద కష్ణ మాదిగ చెప్పేవన్నీ అబద్దాలే అని అన్నారు. రాజ్యాంగం లో షెడ్యూల్ కులాలు విడి పొమ్మని చెప్పలేదన్నారు. రాజ్యాంగం లో ఏ పేజీ లో ఉందొ చూపించాలని డిమాండ్ చేశారు. కలిసి రాజ్యాధికారం కోసం కొట్లాడాలి అని ఒక వెళ కులం ను తీసివేయాలి అన్న చేర్చాలన్న 341 ఆర్టికల్ ద్వారానే అని మేము నిరూపిస్తమని సవాలు విసిరారు రాజ్యాంగం ద్వారా వర్గీకరణ ఉంటే ఇంత డొంక తిరుగుడు ఎందుకు అని అన్నారు ములుగు మండలం జకారం నకు చెందిన మాజీ సర్పంచ్ దాసరి రమేష్ కు రాష్ట్ర కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకొని ములుగు జిల్లా ఇచ్చార్జి గా నియామక పత్రం అందచేశారు ఎస్ సి వర్గీకరణ తీర్పు



రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తీరు బాధాకరం అన్నారు. ఓటు రాజకీయ చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాలల అగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. ఎస్సి వర్గీకరణ విషయం కాంగ్రెస్ పార్టీ పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు రాజ్యాంగం 341 ఆర్టికల్ ద్వారా మాత్రమే వర్గీకరణ చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గా దాసరి రమేష్ ను నియమించి నియామక పత్రం అందించారు.

ఈ కార్యక్రమం లో దాసరి రమేష్, బుర్రి దేవేందర్, కట్ల సతీష్, చిలుక బత్తిని లూకాస్, జెట్టి శంకరయ్య, మెడ అంబేద్కర్, బాణాల విజయరావు బత్తుల కృష్ణ, కే రాము, సోమా, శ్రీను, కుమ్మరి వెంకన్న, జనగాం సమ్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిమీదికి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు!

డ్రైవర్ మద్యంమత్తా.?. అదుపు తప్పిందా.?
నష్టం పూడ్చాలని బాధిత కుటుంబం ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు

డ్రైవర్ అజాగ్రత్తనా..మద్యం మత్తులో ఉన్నాడా.. లేదా బస్సు అదుపు తప్పిందా తెలియదు కాని ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు అదుపు తప్పి బొమ్మకంటి కిషన్ ఇంటిమీదకు దూసుకెళ్లిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.స్థానికుల,ఇంటియాజమాని పూర్తి కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన టిఎస్ 25 జెడ్ 0016 అనే నెంబర్ గల ఎక్స్ ప్రెస్ సర్వీస్ హన్మకొండ నుంచి తాడిచెర్లకు రోజులాగే నైటాల్ట్ చేసేందుకు వస్తున్న క్రమంలో పాత గ్రామపంచాయతీకి ఎదురుగా ఉన్న కిషన్ ఇంటిపైకి దూసుకెళ్లింది. దీంతో ఇంటి గేటు,ప్రహరీ దెబ్బతిందని బాధిత కుటుంబం ఆందోళన వ్యక్తం చేశారు.తమ ఇంటి గేటు,గోడ దెబ్బతిందని, తమను జరిగిన నష్టాన్ని పూడ్చే వరకు బస్సును కదలనివ్వం అని నిరసన చేపట్టారు. ఈ విషయంపై సదరు బాధితుడు డ్రైవర్, కండాక్టర్ నిలదీసి తనకు జరిగిన నష్టాన్ని భరించాలని అడిగిన నేపథ్యంలో వారు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు.మీకు దిక్కున్న చోట చెప్పుకొండిని డ్రైవర్, కండాక్టర్ అన్నారని తెలిపారు.



న్యాయం కోసం బాధితుడు ఆన్లైన్లో కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు.బాధితుని పిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగడంతో బాధితునికి జరిగిన నష్టాన్ని తామే బరిస్తామని బస్సు డ్రైవర్,కండాక్టర్ ఒప్పుకున్నట్లుగా తెలుస్తోంది.ఈ సంఘటన జరగడానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యమా...మత్తులో ఉన్నాడా..అనే కోణంలో ఆలోచిస్తే డ్రైవర్ మద్యం మత్తులోనే ఉన్నట్లుగా స్థానికులు వాపోతున్నారు.



పశువుల అక్రమ రవాణా

8 మంది అరెస్ట్
అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు : సీఐ బండారి కుమార్

నవతెలంగాణ/వెంకటాపురం

చర్ల నుంచి హైదరాబాద్‌కు పశువులను అక్రముగా తరలిస్తున్న 2 బొలెరో వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. 42పశువులను పాల్వంచ గోశాలకు తరలించారు. 8మందిని అరెస్ట్ చేశారు.దీనికి సంబంధించి సీఐ బండారి కుమార్ తెలిపిన వివరాలు. బుధవారం పశువుల ను తరలిస్తున్న రానే విశ్వసనీయ సమాచారం మేరకు భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై చొక్కాల వద్ద వాహనాలు తనిఖీ చేశారు. 4 బోలోరో వాహనాల్లో పశువుల తరలిస్తుండగా వివరాలు సేకరించారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా వాహనాల్లో తరలిస్తున్న 42 పశువుల ను గుర్తించి వాటిని గోశాలకు తరలించా మని తెలిపారు. అక్రంగా పశువులను తరలిస్తున్న వరంగల్ జిల్లా కాశిబుగ్గ కు చెందిన షఫి, ములుగు జిల్లా జంగాలపల్లికి చెందిన వి. రాజేందర్, సంపత్, మహేష్, ఆత్మకూరు మండలం నీరుకుళ్ల కు చెందిన ఎస్ .రాజేందర్, సమీర్, జాఫర్, మల్లంపల్లికి చెందిన పాషాను అదుపులోకి తీసుకుని విచారించమన్నారు. ఆ పశువులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిపారు అన్నారు. అనుమతులు లేకుండా పశువులు తరలిస్తున్న వారిని అరెస్ట్ చేసి నట్లు వివరించారు. అనుమతులు లేకుండా పశువులు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సై తిరుపతిరావు,హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, ఎఎస్ఐ రామచంద్రు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. ఈవీఎం వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, ఎ.విజయభాస్కర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- 100 శాతం ఉత్తీర్ణత సాధించాల్సిందే
- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సత్వరమే పూర్తి
- విద్యాశాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం 10వ తరగతి ఫలితాలు 100శాతం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారిగా వెనుక బడిన విద్యార్థుల జాబితాను తీసుకొని ఆయా సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించేందుకు చేపట్టవలసిన అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపాలని పరీక్షా సమయం సమీపిస్తున్నందున గత నాలుగైదేళ్లుగా నిర్వహించిన వార్షిక ప్రశ్న పత్రాలను తీసుకొని అందులో కామన్‌గా ఉన్న ప్రశ్నలకు సమాధానాలు తెలియజేయాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపట్ల మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిని సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. పూర్తిచేసిన పనులకు నిధులు చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, అకడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మన బోయిన శ్రీనివాస్, జీసీడిఓ గౌసియా బేగం, ప్లానింగ్ సెక్టోరల్ అధికారి తోట రాజు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-సర్మెట్ట



మండలంలోని మచ్చుపహడ్‌కు చెందిన నాగపూరి గట్టయ్యగౌడ్ మృతి చెందగా బుధవారం మచ్చుపహడ్‌లో పార్థీవ దేహానికి కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్యగౌడ్ కాంగ్రెస్ జెండా వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామిగౌడ్, రాష్ట్ర ఓబిసిసెల్ కార్యదర్శి పరిధుల యాదయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్,మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పరిధుల లింగరాజు గౌడ్, జనగామ నియోజకవర్గం మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ బుర్రరాజుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, చింతకింది లక్ష్మినారాయణ, పుప్పాల సాయన్న, గుండేటి ప్రసాద్‌గౌడ్, మామిడాల బుచ్చయ్య నూనేముంతల వెంకటయ్య, బైరగోని చంద్రయ్యగౌడ్, గొల్లపల్లి నిఖిల్ గౌడ్, బావండ్ల యాదగిరిలు పాల్గొన్నారు.

శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రవిగౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి, జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షునిగా తొర్రూరు గ్రామానికి చెందిన గిరగాని రవిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండలంలోని తొర్రూరు దుర్గామాత ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీసోమేశ్వర ఆటో యూనియన్ సమా వేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా శాతాపురం గ్రామానికి చెందిన కొసిరబోయిన నరేష్ యా దవ్, కార్యదర్శిగా తొర్రూరు గ్రామానికి చెందిన చిదురాల కృష్ణమూర్తి, కోశాధి కారిగా తొర్రూరు గ్రామానికి చెందిన పసులాది శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారని రవి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ పాలకుర్తి జనగామ ఆటోయూనియన్‌లను సమన్వయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపా రు. ఆటో డ్రైవర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అందరి సహకారంతో పరిష్కరి స్తానన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు బక్క నగేష్ యాదవ్, రేగుల యాకయ్య, మామిండ్ల కర్ణాకర్, గోనె మహేందర్, రావుల బిక్షపతి, పులి భాస్కర్ గౌడ్, గుగులోతు బాలునాయక్, కొన్నె యాకయ్య, ఎండి బషీర్, అనిల్ లతోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

జీడికల్ దేవుని చెరువుకు గోదావరి జలాలు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం జీడికల్ లో అశ్వారావుపల్లి కుడి కాలువ 20ఎల్ ద్వారా నిండుతున్న దేవుని చెరువును కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి , గ్రామ శాఖ అధ్యక్షులు కొండబోయిన రాజుతో కలిసి బుధవారం సందర్శించారు. గ్రామస్తులు రైతులందరితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం జీడికల్ గ్రామానికి నేడు అశ్వరావుపల్లి కుడి కాలువ 20ఎల్ ద్వారా దేవాదుల సృష్టికర్త ఎమ్మెల్యే శ్రీహరి నాయకత్వంలో గోదావరి జలాలను తీసుకురావడం పట్ల గ్రామ రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తుందన్నారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ కార్యకర్తల కృషితో కల సాకారమైందని అంతేకాకుండా జనగామ నుండి జీడికల్ కి వచ్చే ప్రధాన రహదారికి మరమ్మత్తు పనులకు గాను రూ.8 కోట్లు మంజూరు చేయించి అనుమతులు ఇప్పించడం జరిగింది. ప్రజా పాలన ప్రభుత్వంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో ఇంద్ర మీ ఇండ్లతో పాటుగా నూతన రేషన్ కార్డులు కూడా రానున్నాయి అనీ అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలంమోహన్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, జిల్లా యువజన నాయకులు బస్వగాని అనిల్ ,మాజి సర్పంచ్ బోట్ల భాస్కర్, జిల్లా యూత్ కార్యదర్శి చిటకోరు సంపత్ ,మండల యూత్ కార్యదర్శి ప్రసాద్, మల్లారెడ్డి, కొండబోయిన సంపత్,శాపురం నరేష్,బీరం లక్ష్మారెడ్డి, అంగిడి అశోక్,లింగారెడ్డి, వెంకన్న, అరె రమేష్,పరకాల కృష్ణ, కృష్ణ,మల్లేష్, శేఖర్, పరకాల రాజు, సాయిలు, సిరిసగాండ్లరాజు, సురేందర్ రెడ్డి, నాగరాజు, రాములు, శివారెడ్డి, సంజీవరెడ్డి ,నరేష్, నాగరాజు, మినుకుమార్, రైతులు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 253 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 248 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల కేంద్రం సిఎస్ సుందరాజా స్వరూప తెలిపారు, ఐదుగురు విద్యార్థులు గైరాజరయ్యారని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులను పోలీసులు తనిఖీ చేశారు. పాలకుర్తి తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించారు. సీఎస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్లేయింగ్ స్పాట్ సందర్శించి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రజలను చైతన్యం చేయాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి విద్యార్థినేలకు సూచించారు. బుధవారం మండలంలోని గూడూరులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ అధ్యక్షతన సైబర్ నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని సూచించారు. ఫోన్లు చేసి మీ కుటుంబ సభ్యులు ఇబ్బందుల్లో ఉన్నారని, ప్రమాదాలకు గురయ్యారని తప్పుడు సమాచారం ఇవ్వడంతో ప్రజలు ఆందోళనకు గురై సైబర్ నేరాలకు మోసపోతున్నారని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని ఎవరు నమ్మకూడదని సూచించారు.

నేరాల నివారణకు ప్రతి ఒక్కరిని చైతన్యం చేయాల్సిన బాధ్యత విద్యార్థినిలపై ఉందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌లను అవసరాలకు మాత్రమే వినియోగిం చుకోవాలని, ఉపయోగంలేని వాటిని క్లిక్‌చేస్తే సైబర్‌ఉచ్చులో పడినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రమేష్, రవి, అశ్వినిలతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఏకరూప దుస్తులు పంపిణీ

- జజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రెండు జతల ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ అధ్యక్షతన వచ్చే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీపై సంబంధిత జిల్లా అధికారులు, ఏపీఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం కావడానికి ముందే ఏకరూప దుస్తులు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో కుట్టాలని, నిర్దేశించిన గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఏకరూప దుస్తుల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను రోజువారీగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల కొలతలను త్వరగా తీసుకోవాలన్నారు. బడులు ప్రారంభం కాగానే ఒకేసారి రెండు జతల ఏకరూప దుస్తులను అందించాలన్నారు. దర్జీలకు శిక్షణా కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా విద్యా శాఖ, మైనారిటీ రెసిడెన్షియల్, గిరిజన, బీసీ సంక్షేమ, సాంఘీక సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమశాఖ, మహాత్మ జ్యోతి బాపూలే, మోడల్ పాఠశాలలు, తదితర మొత్తం (10) శాఖలకు చెందిన (39679) మంది విద్యార్థులకు రెండు జతలకు గాను రూ. 6251260 కోట్లు అయ్యిందని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ వసంత, చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం జనగామ జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ బాలికల జూనియర్ పాఠశాల/కళాశాలను లిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తిపారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతీవిద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన తాడెం సార య్య ఉమాదేవి దంపతుల కు మారుడు దినేష్ శివాని వివాహ వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల రెడ్డి గార్డెన్ లో నిర్వహించిన రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శ...

మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పూజారి కోటి, పడాల కుమార్, నాసం రాజయ్య, హట్టియ తండాకు చెందిన కొనసోత్ బిచ్చ ఇటీవలే గాయపడటంతో బుధవారం ఝాన్సీరెడ్డి ఆయా గ్రామాలను సందర్శించి బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన చిలువేరు మహేందర్, అయ్యంగారిపల్లి శివారు బాబు నగర్ తండాకు చెందిన నూనావత్ సంధ్య, ముత్తారం గ్రామానికి చెందిన గ్యార యాకయ్య, వాల్మీడీ గ్రామానికి చెందిన దండంపల్లి నర్సయ్య, పాలకుర్తికి చెందిన గాయల సోమయ్య ఇటీవలే మృతి చెందడంతో ఝాన్సీరెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను అండగా ఉంటూ ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, యాకాంత రావు, శ్రీనివాస్, కమ్మగాని నాగన్నగౌడ్, మదర్, వల్మిడి, ముత్తారం, నీరటి చంద్రయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, కొమురయ్య, గోనె మహేందర్‌రెడ్డి, బండిపెల్లి మనమ్మ, లావుడియా భాస్కర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

పాలకుర్తి, దేవరుప్పుల రైతులకు సాగునీరు


నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లో రైతులు సాగుచేసిన పంటలను కాపాడేందుకు 4 ఎల్ కెనాల్ నుండి దేవాదుల సాగునీరును అందించేందుకు చర్యలు చేపట్టారని రైతులు తెలిపారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఈనెల 4న స్టేషన్‌ఘన్‌పూర్ మండలం బోయని గూడెం వద్ద పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు సాగునీరు అందించే 4 ఎల్ కెనాల్ ను సందర్శించి పరిశీలించారు. 4 ఎల్ కెనాల్ ద్వారా రైతుల పంటలకు సాగునీరు అందించి కాపాడాలనే సదుద్దేశంతో సొంత ఖర్చులతో యంత్రాలను ఏర్పాటు చేసి సాగునీటి సరఫరా కోసం రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దృష్టి పెట్టారని రైతులు తెలిపారు. ఫోర్ ఎల్ కెనాల్ ద్వారా వచ్చే సాగునీటితో పంటలను కాపాడుకోవాలనే ఆరాటంలో రైతులు బోయినిగూడెం వద్ద గల ఫోర్ ఎల్ పాయింట్ వద్ద కాపలా ఉంటున్నారు. దేవాదుల ప్రధాన కాలువ నుండి 5ఎల్ కెనాల్ ద్వారా సాగునీటిని అందించి మండలంలోని కోతులాబాద్ రైతుల పంటలను కాపాడేందుకు పూడికతీతకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిలు యంత్రాలతో శ్రీకారం చుట్టారని రైతులు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే కడియం

- రూ. 800 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఈనెల 16న సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి మంజూరు చేసిన అనేక కార్యక్రమాలు శంకుస్థాపనలు, మున్సిపాలిటీ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి తర్వాత జరగబోయే బహిరంగ సభలో పాల్గొననున్నట్లు స్పష్టంచేశారు. శాసనసభ, లోకసభ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిపై ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని సమయం ఆసన్నమైందని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, డిగ్రీ కళాశాల భవనం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ కళాశాల, ఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నుంచి నవాబుపేట ప్రధాన రిజర్వాయర్ కాలువ సిసి లైనింగ్, 33/11 కేవీఏ సబ్‌స్టేషన్ రాయగూడెం, కొత్తగా మంజూరైన సాగరం, కొత్తపల్లి, కొండాపూర్ సబ్‌స్టేషన్లు, డివిజన్ కేంద్రంలో ట్రాన్స్ కో డిఈఈ భవనం, రూ. 2కోట్ల వ్యయంతో బంజారాభవన్, పీఆర్ నుంచి దాదాపు రూ. 50కోట్లతో 4ప్రధాన రోడ్లు, జనవరి 26న ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పథకాలైన ప్రారంభోత్సవాలు ప్రతి మండలంలో ఒక్కో గ్రామంలో ఎంచుకొని ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

నియోజకవర్గానికి ప్రజా అవసరాలైన మరిన్ని అభివృద్ధి పనుల నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎన్నికలు లేవని, ప్రజా అవసరాల కోసం సీఎం రేవంత్‌రెడ్డిని పలు పనుల నిమిత్తం మరిన్ని నిధులు అడగడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు చౌకబారు మాటలు హితవు మానుకోవాలని పలికారు. అవగాహన రాహిత్యపు మాటలు మానుకోవాలన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా తాను డైవర్ట్ కాదల్చుకోలేదని నియోజకవర్గ అభివద్ధి తన ఎజెండా అన్నారు. దేవాదులతో సాధ్యమైనంతవరకు పెండింగ్ పనులు పూర్తిచేసి, రైతు పండించిన పంటకు సాగునీరు అందిస్తానని మరోమారు తెలిపారు. నేడు జీడికల్ రాములోరి పాదాలను కడిగే విధంగా గోదావరి జలాలు అందించినట్లు తెలిపారు. సుమారు రూ. 800 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నట్లుగా తెలిపారు. ఈనెల 16న జరిగే సీఎం పర్యటన, బహిరంగసభను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఏఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, రాపోలు మధుసూదన్ రెడ్డి, మామిడాల లింగారెడ్డి, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్ చింత ఎల్లయ్య, నాగరబోయిన యాదగిరి, సింగపురం వెంకటయ్య, అల్లిబిల్లి క్రిష్ణ, డైరెక్టర్ బీ. కుమార్, ఇంద్రసేనా రెడ్డి, రాపోలు చరణ్ రెడ్డి, నీలం యువరాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ షురూ... : కలెక్టర్

- ప్లాట్లకు ఆటోమేటిక్‌గా ఫీజుఖరారు-పునఃపరిశీలనకు అవకాశం
- 25శాతం రాయితీ... ఈనెల 31 వరకు అవకాశం
- నేడు పురపాలక కార్యాలయంలో అవగాహన-సందేహాల నివృత్తి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎల్ఆర్ఎస్ కింద ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను రాష్ట్ర పురపాలకశాఖ ప్రారంభించిందని, నిషేధిత జాబితాలో లేని సర్వే నంబర్లలోని ప్లాట్లకు ఆటోమెటిక్ ఫీజుచెల్లింపు పత్రాలజారీ సోమవారం నుంచి మొదలుపెట్టిందని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏవైనా కార ణాల తో దరఖాస్తులు తిరస్కారానికి గురైతే పునఃపరిశీలనకు అవకాశమిచ్చిందని, దీంతో నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్‌కు ఎదురుచూస్తున్న ప్రజలకు వెసులుబాటు ల భించనుందని, ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31లోపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సందేహాల నివత్తికి జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించవచ్చునని తెలిపారు. నేడు గురువారం ఉదయం 11 గంటలకు పురపాలక కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సందేహాలు ఉన్న ప్రతీఒక్కరు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరై నివృత్తి చేసుకోవచ్చన్నారు.

25శాతం రాయితీ ఇలా ....

ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో వేగం పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు చేపట్టింది. కటాఫ్ తేదీ (2020 ఆగస్టు 26) నాటికి లేఅవుట్లలోని పదిశాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగితే మిగతా ప్లాట్లను రిజిస్ట్రేషన్ సమయంలో విక్రయదస్తావేజుతో క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అర్హులైన దరఖాస్తుదారులు వెంటనేఫీజు చెల్లించాలని పురపాలకశాఖ సూచించింది. మార్చి 31లోగా క్రమబద్ధీకరణ ఫీజు, ఓపెన్‌స్పేస్ ఛార్జీలు కలిపి చెల్లించినవారికి 25శాతం రాయితీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన తరువాత దరఖాస్తు తిరస్కరణకు గురైతే 10శాతం ప్రాసెసింగ్ ఛార్జీలు మినహాయించి, మిగతా మొత్తం వెనక్కు ఇచ్చేస్తామని ప్రకటించింది.

తెలుసుకోవడమెలా ....

దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో సిటిజన్ లాగిన్ కింద మొబైల్ నంబరు నమోదు చేసి, ఓటీపీతో లాగిన్ అవ్వాలి. తరువాత దరఖాస్తు స్థితి తెలుస్తుంది. ఏదైనా దరఖాస్తును తిరస్కరిస్తే కారణాలను అందులో పురపాలకశాఖ పేర్కొంటుంది. అయితే సరైన ఆధారాలుంటే ఆ పత్రాలను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసి పునఃపరిశీలనకు పంపించాలి. దరఖాస్తు తిరస్కరణ కాకుంటే నేరుగా పోర్టల్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. క్రమబద్ధీకరణ ఫీజుతో పాటు ఓపెన్ స్పేస్ ఛార్జీలు చెల్లిస్తారా ? లేదా ? ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఈ రెండూ కలిపి కడితేనే 25శాతం రాయితీ లభిస్తుంది.

వరుస దాడులతో తగ్గుముఖంపట్టిన నాటుసారా విక్రయాలు

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యంత నాటు సారా ప్రభావిత ప్రాంతాలు అయినటువంటి మహబూబాబాద్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా, వరంగల్ రూరల్ జిల్లాలలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పెద్ద ఎత్తున దాడులు నిర్వహించగా నాటుసారా బెల్లం రవాణా తగ్గుముఖం పట్టాయని వరంగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా కమలాసన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత నాటు సారా ,బెల్లం విక్రయాలు, రవాణా పెద్ద మొత్తంలో ఉండేటువంటి అత్యంత సమస్య ఆత్మకంగా ఉన్నటువంటి జిల్లాలపై ప్రత్యేక దష్టిని పెట్టారన్నారు. దానిలో భాగంగా ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి



, ములుగు, వరంగల్ రూరల్ జిల్లాలలో అధికారులకు దిశ నిర్దేశాలను జారీ చేస్తూ, నిరంతర దాడులను చేయిస్తూ ,అక్కడ పూర్తిస్థాయిలో నల్ల బెల్లం నాటు సారా, రవాణా నిరోధించడానికి ఉక్కు పాదం మోపామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యంత సమస్య ఆత్మకమైన నాలుగుజిల్లాలలో నాటు సారాను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో, 20 25 జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు డైరెక్టర్ ఇచ్చినటువంటి ఆదేశాల మేరకుస్పెషల్ డ్రైవ్ నిర్వహించా మన్నారు. దీనిలో భాగంగా నాటు సారా ఉన్నటువంటి ప్రాంతాలలో నాటు సారా తగ్గుముఖంపట్టేలా పక్కా ప్రణాళికతో నిరంతర దాడులు నిర్వహించామన్నారు. సమస్యాత్మకంగా ఉన్నటువంటి ప్రాంతాల నుండి పోలీసు, రెవెన్యూ శాఖల సహకారాలు తీసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కు చెందినటువంటి ఎస్ టి ఎఫ్ టీమ్‌లను స్పెషల్ డ్రైవ్ లో భాగస్వామ్యం చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున రూట్ వాచ్‌లను నిర్వహించి అందులో భాగంగా ఎన్నో వాహనాలను వాహనాలతో పాటు సెల్ఫోన్‌లను సీజ్ చేశామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. తాము చేపట్టినటువంటి ప్రత్యేక కార్యచరణ సత్ఫలితాలను ఇస్తుందని దీనివల్ల పల్లెల్లో, మారుమూల ప్రాంతాల్లో, మారుమూల తండాలలో ,ప్రశాంత వాతావరణం నెలకొంటుందని డీసీ తెలిపారు. అంతే కాకుండా దొంగ చాటుగా గుడుంబా తయారు చేసేవారు అమ్మేవారు వాటిని రవాణా చేసే వారిపై కూడా పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసినట్లు డిసి తెలిపారు.

తాము చేపట్టిన ప్రత్యేక నెల రోజుల స్పెషల్ డ్రైవ్ కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 771 కేసులలో 823 మంది వ్యక్తులను అరెస్టు చేశామని ,దీనికి సంబంధించిన 4943 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నామని, 69,820 లీటర్ల పులిసిన బెల్లం ,చక్కెర పానకాన్ని, ధ్వంసం చేశామని అలాగే 5140 కిలోల బెల్లం తో పాటు 714 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నామని అయరూట్ వాచ్లలో భాగంగా 137 వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు 204 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు ఇందులో భాగంగా 786 మందిని సంబంధిత ఎమ్మార్వోల ఎదుట బైండోవర్ చేశామని అలాగే తిరిగి అదే నేరంలో పట్టుబడ్డ 45 మందిని బ్రీచ్ కేస్ కింద అరెస్టు చేసి వారి ద్వారా ప్రభుత్వానికి రూ.8.75 లక్షలు కట్టించామని ,డబ్బులు చెల్లించని ఆరుగురిని జైలుకు పంపించామని డిసి తెలిపారు. మారుమూల ప్రాంతాలైనటువంటి పల్లెలు తండాలలో నాటు సారా తిరిగి పునరావతం కాకుండా ఉండడానికి ప్రత్యేకంగా టీమ్లను ఏర్పాటు చేశామని వాటి ద్వారా ఎప్పటికప్పుడు ఆ ప్రాంతాలలో పెద్ద ఎత్తున దాడులు నిర్వహిస్తున్నామని అట్టి ప్రాంతాలలో నాటు సారా కానీ, బెల్లం కానీ ,రవాణా పునరావతమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. పల్లెల్లో, మారుమూల ప్రాంతాలలో, తండాలలో, ప్రశాంత వాతావరణం కొనసాగించడానికి పూర్తిస్థాయిలో తాము చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే

రాబోయే రోజులలో ఉమ్మడి వరంగల్ జిల్లాను గుడుంబరహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా తమ కార్యచరణ ఉంటుందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

మహిళను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ పెద్దవంగర:

మహిళను దూషించిన ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన కొండ సమ్మయ్య గత కొన్నేళ్లుగా జీవనోపాధి కోసం భార్యా పిల్లలతో కలిసి హైదరాబాద్ కు వెళ్లి అక్కడే నివసిస్తున్నాడు. గ్రామంలో తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల భూమిని తన తమ్ముడు కొండ సతీష్ కౌలుకు ఇచ్చాడు. కౌలు డబ్బులు సరిగా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ ఏడాది ఆభూమిని కౌలుకు ఇవ్వకున్నా, జొన్న సొప్ప, వేరుశనగ వేశాడు. ఇటీవల సమ్మయ్య తన భార్యతో కలిసి గ్రామానికి వచ్చి చూసే సరికి పంట సాగు చేసి ఉంది. వద్దన్న మా పొలం ఎందుకు సాగుచేశావని నిలదీయగా సదరు మహిళను అసభ్య పదజాలంతో దూషించి, చంపుతానని బెదిరించాడు. సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రజలకు సత్వర న్యాయం అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సందీప్ఖుబ అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమావేశాన్ని హనుమకొండలో మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మల్లేష్, సందీప్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి సంస్థ జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం చేతుల మీదుగా నియామకం పత్రం అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు ఇకృషి చేస్తామన్నారు. మానవ హక్కులకు భంగం కలిగిస్తే సంస్థ వెంటనే స్పందించి, సత్వర న్యాయం అందించడానికి సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మానవ హక్కుల కమిషన్, లోకాయక్త చైర్మన్ లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. తమ నియామకానికి కృషిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నికి ఆహుతవుతున్న ఆస్తులు

- తరుచూ ప్రమాధాలు ..
- ఏటా ఆస్తి నష్టం ..!
- బయ్యారంలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:



బయ్యారం మండలంలో అగ్ని మాపక కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఎప్పుడు, ఎక్కడ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటుందో తెలియక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ మాత్రం అలసత్వం వహించినా ఆస్తులు బుగ్గిపాలు కాకతప్పడం లేదు. అగ్ని ప్రమాదాల నివారణ కోసం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో మండలంలో పలుచోట్ల భారీ అగ్ని ప్రమాదాలు సంభవించడం వీటితో పాటూ రెండు గడ్డి వాములు దగ్ధమైన సంఘటన, మండల పరిధిలోని కొత్తతండాలో 5 ఇండ్లు కాలి బూడిదైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్తతండా, సింగారం గ్రామాలకు చెందిన 18 మంది రైతుల 40 ఎకరాల కంది పంట ప్రమాధవశాత్తు అగ్నికి ఆహుతై సుమారు రూ.45 లక్షల విలువ గల కందిపంట అగ్నికి ఆహుతైపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యం, సకాలంలో అగ్నిమాపక యంత్రం రాకపోవడంతో రైతులు నట్టేట మునిగిపోయారు. అంతేకాకుండా గతంలో మండలంలో ప్రతీ ఏడాది ఏదో ఒక భారీ అగ్ని ప్రమాదం సంభవిస్తూనే వస్తుంది. దీంతో లక్షలాది రూపాయాల ఆస్తి నష్టం సంభవిస్తుంది. బయ్యారం మండలానికి అగ్నిమాపక శకటం ఇల్లందు నుంచి కాని , మహబూబాబాద్ జిల్లా నుంచి రావాలి. బయ్యారం నుంచి ఇల్లందు 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో సమాచారం అందిన వెంటనే ఇల్లందు నుంచి అగ్నిమాపక సిబ్బంది బయ్యారం మండలంలోని సంఘటనా స్థలానికి చేరుకునేలోగానే ఆస్తులు కాలి బూడిదవుతున్నాయి. ఇల్లందు నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన ఈఅగ్నిమాపక కేంద్రం ఆయా పరిసర ప్రాంతాలలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఒకేసారి రెండు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే అగ్నిమాపక శకటాన్ని ఎక్కడికి తీసుకేళ్లాలో తేల్చుకోలేక పోతున్నారు. ఇటూ మహబూబాబాద్ జిల్లా నుంచి బయ్యారంకు అగ్ని మాపక యంత్రం రావాలన్నా మండల కేంద్రానికి 12 కిలో మీటర్లు దూరం అయితే మండల ఏజెన్సీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే మాత్రం మహబూబాబాద్ నుంచి కూడా సుమారు 40 కిలో మీటర్ల దూరం అవుతుంది. కావున బయ్యారం మండలంలో అగ్నిమాపక కేంద్రం ఉంటే అగ్ని ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ అగ్నిమాపక కేంద్రం బయ్యారంలో ఏర్పాటు చేయడం వల్ల మండల పరిధిలోని 29 గ్రామ పంచాయితీలకు చెందిన ఏజెన్సీ ప్రాంతాలైన పందిపంపుల, రామచంద్రాపురం, బాలాజీపేట, ఉప్పలపాడు, కంబాలపల్లి, కొత్తగుడెం, గౌరారం తదితర గ్రామాలలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బయ్యారం మండలంలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అనధికార లేఔట్ల క్రమబద్దీకరణ

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని, జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ ఈఅవకాశం తెలిసే విధంగా ప్రచారం టామ్ టామ్, నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థల,) (రెవెన్యూ)అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్-2020 కింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్దీకరణ అయిందని, ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుం చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్దీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25శాతం మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిష్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్దీకరిస్తారన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్దీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాన్నారు. 2020 సంవత్సరంలో రూ. 1000 కట్టి ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుందన్నారు. . 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు. అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబందిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్కను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో జెడ్పీ సీఈవో పురుషోత్తం, డీపీవో హరిప్రసాద్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయికిరణ్, మునిసిపాలిటీల కమిషనర్లు, మండలాల డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ నిధుల కోతపై నిరసన



- వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల దహనం

నవతెలంగాణ-తొర్రూర్

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం-2025 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధుల కోతను నిరసిస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తొర్రూర్‌లోని గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి, బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలు హాజరై మాట్లాడారు. మోడీ సర్కార్ పాలనలో వ్యవసాయరంగం, రైతాంగం సమస్యల వలయంలో చిక్కుకున్నాయన్నారు. రైతాంగం మౌళిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే మోడీ సర్కార్ మాత్రం రైతులను మోసం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని రాతపూర్వక ఇచ్చిన హామీని మోడీ తప్పారని వారు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి రైతాంగ పోరాటాలను చూసి భయపడుతున్న మోడీ సర్కార్ రైతు నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తుందని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 6న జిల్లా కేంద్రంలో, మార్చి 10 రాష్ట్ర, కేంద్రంలో రైతాంగం వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో జరుగు దేశవ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ మిర్చి రైతులకు మద్దతు ధర ఇవ్వటంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే పూర్తి చేసి భూభారతిని ప్రక్షాళన చేయాలని వారు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను మానుకోకపోతే సమరశీల పోరాటలతో తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సీపీఐ మండల నాయకులు గణపురం లక్ష్మణ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, ఏఐయూకేఎస్ డివిజన్ అధ్యక్షులు ఉడుగుల రాములు, సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గద్దల వెంకటయ్య, దొడ్డ కేశవులు, సెగ్గం యాకయ్య, ధరావత్ దేవా, జితేందర్‌రెడ్డి, మైపాషా, వెంకటేశ్వర్లు, పత్తోజు భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై 25శాతం రాయితీని వినియోగించుకోవాలి

- మార్చి 31 గడువు..
- మునిసిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



గడువులోగా దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే వారికి మొత్తంపై 25 శాతం మినహాయింపు వర్తిస్తుందని మరిపెడ మునిసిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మరిపెడ మునిసిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మరిపెడ మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 1248 దరఖాస్తులు నమోదు కాగా, ఒకరు ఎల్ఆర్ఎస్ కట్టినట్లు తెలిపారు. మిగతా వారు మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల కోసం మరిపెడ మునిసిపాలిటీలో స్పెషల్ డెస్క్ ఏర్పాటు చేశామని, 12కౌంటర్లు ఉంటాయన్నారు. ఒక్కో కౌంటర్‌లో 100 చొప్పున 1247దరఖాస్తుదారులకు కాల్ చేసి వారిని ఎల్ ఆర్ఎస్ కట్టుకునే విధంగా మొటివేట్ చేస్తామన్నారు. అంతే కాకుండా సందేహాలు ఉన్న వారు మునిసిపాలిటీలోని హెల్ప్ డెస్కను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈరాయితీని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

మరిపెడ పురపాలక సంఘం పరిధిలో 5564 గృహ వినియోగదారులు ఉన్నట్లు , వారు రూ.కోటి 75 లక్షలు మున్సిపాలిటీకి బకాయి ఉండగా మున్సిపాలిటీ సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు కృషితో రూ:91 లక్షలు ఇంటి పన్నులు వసూలు అయినట్టు కమిషనర్ కె.నరేష్ రెడ్డి తెలిపారు. ఇంకా రూ:80 లక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు స్పష్టం చేశారు. మార్చి చివరి నాటికి ఉన్న బకాయిలు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లేనిఎడల రెడ్ నోటీస్ జారీ చేసి వారిపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈసమావేశంలో మేనేజర్ శ్రీకాంత్, హెల్త్ ఇన్స్‌పెక్టర్ వీరన్న, వార్డు ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గుర్రాల రాములు, ఆఫీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-మరిపెడ



నాటు సారా తయారీకి వినియోగించే నల్లబెల్లం, పట్టిక తరలిస్తున్న ఇద్దరిపై అదే విధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒకరిపై మరిపెడ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై బొలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమచారం మేరకు బుధవారం మరిపెడ మండలంలోని గిరిపురం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు గుడుంబా తయారీకి, ఉపయోగించే నల్ల బెల్లం, పటిక పట్టుకొని వెళ్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి ఒక్క క్వింటా నల్ల బెల్లం, 10 కేజీల పటిక స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ సుమారు రూ.11వేలు ఉంటుందన్నారు. ఈమేరకు నల్లబెల్లం తరలిస్తున్న మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన జర్పుల అఖిల్, పూసల తండాకు చెందిన భూక్య యోగిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఖమ్మం జిల్లా తిరుమలాయిపాలెం మండలం బంధంపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ల నాగరాజుపై కేసు నమోదు చేసి నిందితుడిని తహసీల్దార్ వద్ద రూ.లక్ష పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ హెచ్చరించారు.



డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు జిల్లాస్థాయి ర్యాంకులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కాకతీయ యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులను సాధించి ఉత్తమ ప్రతిభ కనపరిచారు. కేసముద్రంలో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే బీఎస్సీ కి చెందిన జమ్ముల ఉమా భార్గవి 8.43, ఎర్రబోయిన సౌజన్య 7.50, వెలిశోజు అమ్ములు 6.9 జీపీఎ సాధించి, ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

- మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ధీకొండ ఉప్పలయ్య, ధీకొండ రమేష్‌ల తల్లి ధీకొండ సోమక్కలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. అనపురం మొగిలి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసుకోవడంతో వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్‌ఛార్జ్ జలకం శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధీకొండ యాకన్న, నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, వడ్లకొండ కుమార్, భోగ కమలాకర్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము యాకయ్య, ధీకొండ సుధాకర్, ధీకొండ సుధాకర్, మాలోత్ యాకునాయక్ తదితరులు పాల్గొన్నారు.



మిర్చి క్వింటాకు రూ.25వేలు ఇవ్వాలి

- గొడిషాల వెంకన్న, కేసముద్రం సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్నలు మాట్లాడుతూ రైతులు మిర్చి తోటలు వేసిన చాలా చోట్ల మిర్చి పంటకు నల్లి వచ్చి దిగుబడి తగ్గి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే రాజు అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల గోస పట్టదా అని అన్నారు. మిర్చి పంటకు కింటాకు రూ.25 వేల ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు రూ.12వేలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీస మద్దతు ధర కింటాకు రూ.25 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పండించిన సన్నధాన్యానికి బోనస్ రూ.500 ఇస్తామని చెప్పి కొంతమేరకు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు జల్లే జయరాజు, చాగంటి కిషన్, నీరుటి జలంధర్, సోమరపు ఎల్లయ్య, ముద్రగోల శ్రీను, రైతులు వాంకుడోతు శ్రీను బానోతు హరిలాల్ బానోతు చాంది ధారావత్, విజయ తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడి సాధించడానికి విత్తనాల ఎంపిక కీలకం

నవతెలంగాణ-గార్ల:

వరి పంటలలో అధిక దిగుబడులు సాధించడానికి ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, విత్తనాల ఎంపిక కీలకమని మహబూబాబాద్ ఏడిఏ అజ్మీర శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోపాలపురం సమీపంలో జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా వరి పంట క్లస్టర్ డెమోను మండల వ్యవసాయ అధికారి కె.రామారావు, ఎఈవో కిరణ్‌తో కలిసి బుధవారం క్షేత్ర స్థాయిలో సందర్శన చేసి రైతులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో రైతులు స్వామి, నాగయ్య, కొండల్ రావు, శ్రీను తదితరులు ఉన్నారు.





ఎల్ఆర్ఎస్ లేకుంటే ఇబ్బందులు తప్పవు

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూర్

ఎల్ఆర్ఎస్ లేకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తే రాబోయే కాలంలో ఇబ్బందులు తప్పవని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎల్ఆర్ఎస్ లబ్దిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల క్రమబద్దీకరణకు 25 శాతం రాయితీతో ఈనెలాఖరు వరకు అవకాశం ఇచ్చిందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ లేకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తే మునుముందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇల్లు నిర్మించుకునే సమయంలో మార్కెట్ విలువ పై 14 శాతం జరిమానా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీ కల్పించిన తర్వాత 354 మంది ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ కాపీలు కూడా అందజేయడం జరిగిందన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇట్టి 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్, వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు, మెప్మా సిబ్బంది, ఎల్ఆర్ఎస్ లబ్దిదారులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి సామాజిక తనిఖీ

- రూ.1,52,423 రికవరికి ఆదేశాలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలో 39 గ్రామపంచాయతీలలో గత ఏడాది ఉపాధి హామీ పనుల మండల స్థాయి సామాజిక తనిఖీ ఇన్‌హౌస్ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారంతో ముగిసింది. మంగళవారం ప్రారంభమైన ఆయా గ్రామాలలో సామాజిక దానికి బృందాలు చేపట్టిన నివేదికలను 31 గ్రామాలు సమీక్ష కొనసాగించారు మిగిలిన 8 గ్రామాలు బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై 10 గంటల వరకు ముగింపు చేశారు. మొత్తం 39 గ్రామపంచాయతీలలో రూ.1,52, 423 ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు ఉపాధి సిబ్బంది నుండి రికవరీ చేయాలని డీఆర్‌డీవో మధుసూదన్ రాజ్ ఆదేశించారు ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, అంబుష్ మెన్ ఆదాం, విజిలెన్స్ సెల్ రామ్మోహన్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ రమేష్, ఏపీవో బన్సీలాల్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్ష

నవతెలంగాణ-గార్ల:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసి నట్లు డీవో బి.శ్రీనివాస్ తెలిపారు. మొదటి రోజు జరిగిన ప్రథమ సంవత్సరం ల్యాంగ్వేజ్ తెలుగు, హిందీ, ఒకేషనల్ పరీక్షకు మొత్తం 141 విద్యార్థులకు గాను నలుగురు గైర్హాజరు అయినట్లు సీఎస్ ఎ.ప్రసాదరావు వెల్లడించారు. ఎస్సై రియాజ్ పాషా అధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

అనుమతి లేకుండా తెగుళ్లు పురుగు మందులు విక్రయం

- ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-పెద్దవంగర:



ఎలాంటి అనుమతి లేకుండా తెగుళ్ళు పురుగుల మందులు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల వ్యవసాయాధికారి గుగులోతు స్వామి నాయక్ విధుల్లో భాగంగా చిట్యాల వైపు వెళ్తుండగా, గ్రామ శివారులో ఓ వ్యక్తి ప్రభుత్వ అనుమతి లేకుండా రైతులకు తెగుళ్ళు, పురుగుల మందులు అమ్ముతున్నాడని సమాచారం వచ్చింది. అక్కడికి వెళ్లి చూసేసరికి దంతాలపల్లి మండలం, రేపోని గ్రామానికి చెందిన చెంచెలి శ్రీను అనుమతి లేని తెగుళ్ళు, పురుగుల మందులు విక్రయిస్తున్నారు. ఈ ఘటనలో ఏవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెంచెలి శ్రీనుతో పాటుగా అతని సహకరిస్తున్న రేపోని గ్రామానికి చెందిన పొన్నాల శ్యాంసుందర్‌రెడ్డి, తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన గుంజ సైదులు అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి రూ.33 వేల విలువచేసే అనుమతి లేని తెగుళ్ల, పురుగుల మందులతో పాటు, ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రెండు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష జరుగగా మొత్తం 531 మందికి 485మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 279మందికి 247మంది హాజరవగా 32 మంది గైర్హాజరైయ్యారు. టీజీ మరిపెడ మోడల్ పాఠశాలలో మొత్తం 252 మందికి 238 మంది విద్యార్థులు హాజరవగా 14 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కోసం అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

అధైర్య పడొద్దు, ప్రభుత్వం అండగా ఉంటుంది

శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు.బుధవారం మహాముత్తారం మండలంలోని రేగులగుడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి, సింగారం గ్రామానికి చెందిన పలవేని సుగుణ అనారోగ్యంతో,మినాజీ పేట గ్రామానికి చెందిన కొమ్మిడి నరసింహ రెడ్డి రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అటవీ జంతువులకు ఎలాంటి హాని కలిగించవద్దు

రేంజ్ ఆఫీసర్ రవికుమార్



నవతెలంగాణ-మహదేవపూర్

ఇసుక లారీ డ్రైవర్లకు బుధవారం మహదేవపూర్ రేంజ్ ఆఫీసర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఇసుక క్వారీలో నుండి వస్తున్నా లారీ డ్రైవర్లకి జాతీయ రహదారి పైన వేగంగా వెళ్లకుండా అటవీ జంతువులకు హానిజరగకుండా, అడవిలో నిప్పు పెట్టకుండా గురించి అవగాహన కల్పించారు. అటవీ జంతువులకు హాని కలిగించినట్లు అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు అదేవిధంగా బీరసార వద్ద కొంతమంది అడివిలో నిప్పు పెట్టడం వలన అడవి జంతువులకు ఇబ్బంది అవుతుందని ఆలా పెట్టకూడదని ఆయన హెచ్చరించారు నిప్పును ఆర్పించినట్లు తెలిపారు ఆయన వెంట అన్నారం ఎఫ్సెస్ఓ సుమా బీట్ ఆఫీసర్లు అంజనేయులు దిలీప్ కుమారు సిబ్బంది ఉన్నారు.



ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతం

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో 34 కళాశాలు ఉన్నాయి. 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తేజస్విని జూని యర్ కళాశాల ఉన్నాయి. చిట్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు జీఎంఎస్ సీ ఉంది. కాటా రం, తాడిచర్ల, మహదేవపూర్ ప్రభు త్వ జూనియర్ కళాశాలలతో పాటు గంగారంలోని ఎంజేఎస్సీ కళాశాలలో పరీక్షల నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా1901 మంది విద్యార్థులకు గాను 1802 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా 99 మంది విద్యార్థులు హాజరయ్యారు. జీరో మాల్ ప్రాక్టీస్తో పరీక్షలు సజావుగా జరిగాయి. మండలాల వారీగా వివరాలు ఇలా వున్నాయి. తాడిచర్ల (మల్హర్) మండలంలో 128 మంది విద్యార్థులకు గాను 14 మంది గైర్హాజరయ్యారు. ఇందులో జనరల్ విద్యార్థులు 87 మంది, వొకేషనల్ విద్యార్థులు 27 మంది ఉన్నారు. అలాగే మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 158 మందికి గాను 6గురు గైర్హాజరయ్యారు. ఇక్కడ జనరల్ విద్యార్థులు 114, వొకేషనల్ వారు 30 మంది ఉన్నారు. కాటారం ప్రభుత్వ కళాశాలలో 190 మంది విద్యార్థులకు గాను 20 మంది గైర్హాజరయ్యారు భూపాలపల్లి జూనియర్ కళాశాలలో 337 మందికి గాను 22 మంది గైర్హాజరయ్యారు. చిట్యాలలో 310 మందికి గాను 8మంది గైర్హాజరయ్యారు. కాటారం మండలం గంగారం గ్రామంలోని టీజీఎంఎస్ పరీక్షా కేంద్రంలో 194 మందికి గాను 10 గైర్హాజరయ్యారు. చిట్యాల టీజీఎంఎస్లో 341కి గాను 8 మంది గైర్హాజరయ్యారు. తేజస్విని జూనియర్ కళాశాలలో 242 మందికి గాను 11 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా జనరల్ విద్యార్థులు 1533 మందికి గాను 1465 మంది హాజరు కాగా, వొకేషనల్ విద్యార్థులు 368 మందికి గాను 337 మంది హాజరయ్యారు. మొత్తంగా 2998 మందికి గాను 99 మంది గైర్హాజరయ్యారు. 94శాతం మంది హాజరు కాగా 520 శాతం గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ నోడల్ కోఆర్డినేటర్ వెంకన్న తెలిపారు.



నిరసన ధర్నాకి అనుమతి ఇవ్వాలి

స్పార్క్ ఏజెన్సీ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ సిబ్బంది

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన, ధర్నా కార్యక్రమానికి నేడు గురువారం తమకు అనుమతి ఇవ్వాలని బుధవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న స్పార్క్ ఏజెన్సీ పేషంట్ కేర్ సెక్యూరిటీ స్వీపర్ సిబ్బంది ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కివినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల జీతం పెంపు పిఎఫ్ ఈపీఎఫ్ ఈఎస్ఐ గురించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి తమకు అనుమతి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్క్ ఏజెన్సీ పేషంట్ కేర్ స్లీపర్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు


డ్రైవర్ అప్రమత్తం తో తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-వెంకటాపురం

భద్రాచలం నుండి వెంకటాపురం వస్తున్న ఆర్టీసి బస్సు పాత్రపురం వద్ద బస్సు టైర్ ఒక్కసారిగా ఊడిపోయింది.ఆసమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-కాళేశ్వరం



మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రి నియోజక వర్గం లోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ బుధవారం కాళేశ్వరంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మెంగాని అశోక్, మహాదేవపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గందేసిరి సత్యనారాయణ జానీ, మధుసూదన్, షేకిల్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం

మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం మండలంలోని రేగులగుడెం గ్రామంలో ఉన్న రుద్ర జిన్నింగ్ పత్తి మిల్లులో ప్రమాదవశాత్తు బారి అగ్ని ప్రమాదం బుధవారం రాత్రి చోటు చేసుకుంది.మిల్లు యాజ మాన్యం, స్థానికుల పూర్తి వివరాల ప్రకారం బుధవారం రాత్రి జిన్నింగ్ ప్లాంట్ నుంచి ఒకే సారి భారీగా పొగ అలుములోని, మంటలు ఎగిసిపడటంతో జిగ్గింగ్ లోని మోటార్లు, ప్లాంట్,పత్తి భారీగా దగ్ధమైందని పేర్కొన్నారు..సంఘటన స్థలానికి మంథని అగ్నిమాపక, ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పుతున్నారు.ఇప్పటికే సుమారుగా రూ.కోటి మేర నష్టం జరిగి ఉంటుందని,మంటలు అదుపులోకి వస్తే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సమాజం ముందుకు పోవాలంటే సమానత్వం అవసరం

మహిళా క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

మహిళా క్రీడలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.



నవతెలంగాణ - ములుగు

ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత అవసరమని, సమాజంలో మహిళలు పురుషులలో విభేదాలు ఉండడం సమాజానికి మంచి కాదని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. అన్నారు. ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

క్రీడలు శారీరక ధృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక ధృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు, అంతేకాకుండా ఈ క్రీడా స్ఫూర్తితో మహిళలందరూ వారి శాఖలలో,ఉద్యోగ, వృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ తమ తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు.బుదవారం నిర్వహించిన ఆటలు 1 షటిల్ , 2. స్కిప్పింగ్,3 చెస్ 4. క్యారం,5. లెమన్ స్పూన్ 6 గన్ని బ్యాగ్స్ 7మ్యూజికల్ చైర్,8 బెలూన్స్ ఆట నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష , టి జి ఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, టిఎన్ జి ఓ బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

9 నుంచి 16 వరకు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-రేగొండ.

మండలంలోని సుప్రసిద్ధ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. బుధవారం మండలంలోని కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. జాతర ఏర్పాటు పనులతో పాటు భద్రత ఏర్పాట్లు, మంచినీటి సదుపాయాలు, పార్కింగ్, పారిశుధ్యం, ఇతర ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లను చేయాలని అన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. భక్తులు పుణ్య స్థానాలు చేసేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ స్థలాన్ని గుర్తించి వాహనాల క్రమబద్ధీకరణకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు జాతర నిర్వాహకులు కలిసి సమన్వయంతో పనిచేసే భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి బోనాల కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, విద్యుత్తు డి ఈ పాపిరెడ్డి, ఎస్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యా ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యం

అకడమిక్ మానిటరింగ్ అధికారి కాటం మల్లారెడ్డి



నవతెలంగాణ-ములుగు

నాణ్యమైన విద్యా ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యమని జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి కాటం మల్లారెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ములుగులో ఏర్పాటు చేసిన 2024 డీఎస్సీ ద్వారా ఎంపికైన 120 మంది నూతన ఉపాధ్యాయులకు బుధవారం మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఒ) ములుగు కాటం మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా నియమాకమై శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాఠశాలకు అవసరమైన సౌకర్యాల కల్పనకే కాదు నూతన ఉపాధ్యాయుల నియామకం ద్వారా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం శుభపరిణామం అని అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్యా అందుతుందని అందుకు నూతనంగా నియమకమైన ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని అన్నారు. వాటి సాధనకోసం ప్రభుత్వం ములుగు జిల్లాల్లో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నూతన ఉపాధ్యాయులు ములుగు జిల్లాల్లో నాణ్యమైన విద్యా సాధనకు కృషి చేసి జిల్లాలో విద్యార్థుల సామర్థ్యాల సాధనలో రాష్ట్ర స్థాయిలో ములుగు జిల్లాలో మొదటి స్థానం లో నిలుపడటానికి పని చెయ్యాలని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ గారు మాట్లాడుతూ.. జిల్లాలో నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులందరు యువతీ,యువకులు కావడం వల్ల ములుగు జిల్లా విద్యా శాఖ ఇకనుండి చాలా వైవిధ్యంగా ముందుకు పోతూ అన్ని రంగాలలో ముందుంటుందని ఆశిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని నెరవేర్చాలని అన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆర్పి లు గా వ్యవహరించిన వారి నుండి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ బాధ్యత నూతన ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉందని అన్నారు. నూతన పాఠ్య పుస్తకాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ విద్యార్థులలో సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్పీలు గా వ్యవహరించిన రాజేష్ కుమార్, అడిచర్ల రాజయ్య, సీహెచ్ మహేందర్,ఎం.మధు,వి దిలీప్,సురేందర్,రాంబాబు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించాలని కోరుతూ

వినతిపత్రం అందజేసిన టీ.ఎస్.జె యు నేతలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీఎస్‌జెయూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు.రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు.విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్యూరి సతీష్ పాల్గొన్నారు.



పద వ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 21 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్, "సి" సెంటర్ కస్టోడియన్, మండల విద్యాశాఖ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ అధ్యక్షత వహించగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలు 20 సెంటర్ల కు 3449 విద్యార్థులు హాజరవుతున్నారని, ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా పరీక్షలు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ... పరీక్ష పత్రాల పోలీస్ స్టేషన్లో భద్రపరుచుట నుంచి పరీక్ష నిర్వహణ వరకు క్రమశిక్షణతో వృత్తి నిబద్ధతగా పనిచేసి పరీక్షలు సాఫీగా జరిగేటట్లు చూడాలని సూచించారు. 20 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను 20 మంది డిపార్ట్మెంట్ అధికారులను, ముగ్గురు "సి" సెంటర్ కస్టోడియన్ లను ఇద్దరు రూట్ ఆఫీసర్లను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను, 20 మంది సెట్టింగ్ స్క్వాడ్లను, సుమారు 230 మంది ఇన్విజిలేటర్లను పరీక్షల నిర్వహణ కొరకు వినియోగించనున్నట్లు తెలిపారు. పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్ పదవి తరగతి పరీక్షల నిర్వాణ ఎలా నిర్వహించాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రిజిస్టర్లు వినియోగం తదితర అన్ని విషయాల పట్ల కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్రశేఖర్ అన్ని సెంటర్ల అధికారులు పాల్గొన్నారు.



సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

బకాయిల వసూలులో గెలిచిన సంఘాల వైఫల్యం

కేటికే-5 కార్మికులతో బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి బకాయిలు రూ.35,645 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బి ఎం ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలని కేటీకే -5 గనిలో కార్మికులను కలిసి సమస్య లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2024 డిసెంబర్ నాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ట్రాన్స్కో, జెన్కో సంస్థలు సింగరేణికి 35,645 కోట్ల రూపాయలు బకాయి పడ్డాయని పేర్కొన్నారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సింగరేణి ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిని, సంస్థ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో 25,000 కోట్ల బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం బొగ్గు కొనుగోలు చేసిన డబ్బులు కూడా సింగరేణికి ఇవ్వడం లేదని ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, ప్రభుత్వము, నాయకులు వారి స్వార్థం కోసం సింగరేణిని తమ అవసరాల కోసం వాడుకుంటూ సింగరేణి సంస్థని మరింత సంక్షోభంలోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు గెలిచిన సంఘాలు సింగరేణి బకాయిలు వసూలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ప్రభుత్వంపై సింగరేణి బకాయిల కోసం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఒత్తిడి తీసుకురావాలని, లేదంటే బిఎంఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టబోయే పోరాటాలు, ఆందోళనలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఈ నెల 8న భూపాలపల్లి ఏరియా బిఎంఎస్ కార్యాలయంలో సాయంత్రం 5:00 గం లకు సింగరేణి స్థితి గతుల పై జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని, అందులో కార్మిక సమస్యలు, సింగరేణి స్థితిగతులపై చర్చించి పలు పోరాట నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగాకొత్తకాపు లక్ష్మారెడ్డి ఆల్ ఇండియా కోల్ సెక్టర్ ఇంచార్జి పి.మాధవనాయక్ ఎబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి, మండ రమాకాంత్ ఎబికేఎంఎస్ కార్యదర్శి ,యాదగిరి సత్తయ్య ఎస్ సిఎంకేఎస్ అధ్యక్షులు, అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రసిడెంట్ , వే. సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏరియా ఉపాధ్యక్షులు వి.సుజెందర్, బ్రాంచి నాయకులు రేణుకుంట్ల మల్లేష్, బ్రాంచి నాయకులు పిట్ కార్యదర్శి రాజు , పని రమేష్,.కొట్టూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రేగొండ



తాటిచెట్టు పై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన గండి సదయ్యా గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్ర గాయాలు తగిలాయి. మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య తన కుల వృత్తిలో భాగంగా సాయంత్రం జగ్గయ్యపేట రోడ్డు దగ్గర తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో కాలుకు ఉన్న గుజి ,మోకు జారీ ఒక్కసారిగా ఊడి కార్మికుడు కిందికి జారి పడటంతో తలకు చేతులకు తీవ్ర గాయాలు తగిలాయి. గీత కార్మికుడు తాటి చెట్టు నుండి జారుతుండగా తోటి కార్మికులు చూసి పరిగెత్తి సదయ్యను 108 వాహనం ద్వారా పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు గీతా కార్మికులకు తెలిపారు.

ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ముచినిపర్తి గ్రామంలో జరిగింది. ఎస్సై 2 ఈశ్వరయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ముచినిపర్తి గ్రామానికి చెందిన మృతుడు శ్రీరామ్ నానీ తన అమ్మమ్మ ఇంటివద్ద ఉండి చదువుకుంటూ ఉండేవాడని తన తల్లిదండ్రులు వెరెవద్ద ఉండేవారాని తన తండ్రి తల్లిని ఇబ్బందులకు గురి చేసేవాడని అట్టి విషయమై మనస్థాపం చెంది ఇంటిలో ఎవరు లేనిది చూసి ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అమ్మమ్మ భూపతి జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బేస్‌బాల్‌లో విద్యార్థిని శ్రేష్ట ప్రతిభ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి శ్రేష్ఠ బేస్ బాల్‌లో ప్రతిభచాటి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు. ఈనెల 2నుండి 4వరకు జరిగిన బేస్‌బాల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి దూలం శ్రేష్ఠ ప్రతిభచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని శ్రేష్ఠను ప్రిన్సిపాల్ మమత, పీఈటీ కమలకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ గెజిటెడ్ మహిళా ఉద్యోగుల పోస్టర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, టీజీవో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి కొప్పు ప్రసాద్, కోశాధికారి బాల్దు రాజశేఖర్, మహిళ ఉద్యోగులు కృష్ణవేణి, నీలోఫర్, ధనమ్మ, ప్రియదర్శిని, తదితరులతో కలిసి బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్క రించారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్, జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు క్రీడా పోటీలు నిర్వహించారు. మార్చి 6,7, తేదీలలో నిర్వహించే ఈ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవం రోజు బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ అన్నారు.

వరంగల్



చికెన్ తినొద్దనే అపోహలను నమ్మొద్దు

- రామ్‌రెడ్డి చికెన్ మార్కెట్ ఎజీఎం జ్ఞాన శేఖర్
- చికెన్, ఎగ్‌ల ఉచిత పంపిణీ

నవతెలంగాణ-వరంగల్

చికెన్ తినొద్దనే అపోహలను నమ్మొద్దని రామ్ రెడ్డి చికెన్ మార్కెట్ ఏజీఎం జ్ఞాన శేఖర్ అన్నారు. వరంగల్ పోచమైదాన్ 80 ఫీట్ల రోడ్డు లో గల రామ్‌రెడ్డి చికెన్ మార్కెట్ కంపెనీ ఔట్‌లేట్ యాజమాన్యం ప్రీమియం చిక్, ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో చికెన్, ఎగ్‌ల ఉచిత పంపిణీ నిర్వహించారు. ప్రీమియం కంపెనీ తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ స్వామి, రాంరెడ్డిస్ కంపెనీ డైరెక్టర్ చైతన్య కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో చికెన్, ఎగ్ మేళా నిర్వహించారు. 300 కేజీల చికెన్, 2000 కోడి గుడ్లు సుమారు 2500 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ మాట్లాడుతూ చికెన్ తినడం ఆరోగ్యానికి ఎలాంటి హానీ జరగదన్నారు. ఈకార్యక్రమంలో చికెన్ సెంటర్ నిర్వాహకులు రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలలో ఆరు నుండి ఎనమిదో తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చందా శోభారాణి-రమేష్ దంపతులు రూ.80 వేల విలువ గల స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి జి. లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు. దానగుణం కలవారు నిజమైన ధనవంతులని శోభారాణి పర్వతగిరి పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడానికి సమాజంలోని సంపన్నులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటరమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఎ.మనోహర్, డాక్టర్ ఎం.భాస్కర్, డి.రాధాకృష్ణకుమారి, ఎ.తిరుమల, వి.పరశురాములు, పి.అనిల్‌కుమార్, డాక్టర్ ఎం.రాజలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు మహా అన్నదానం..

నవతెలంగాణ-పర్వతగిరి



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మండలం లోని కల్లెడ గ్రామానికి చెందిన చిన్నపాక మమత- శ్రీకాంత్ దంపతుల కుమారుడు చిన్నపాక తన్విక్ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు చిన్నపాక మమత- శ్రీకాంత్ దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండలో ఉన్న వృద్ధులకు 386వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నపాక మమత- శ్రీకాంత్, కుమారుడు చిన్నపాక తన్విక్, కూతురు చిన్నపాక ఆద్య, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్‌కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, స్రుజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్‌కె ముస్తఫా, లీగల్ అడ్వయిజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్ తండ గ్రామ పరిధిలో నల్లబోడు తండా, మూడు తండాకు చెందిన ధరంసోత్ అనిత కు రోడ్డు ప్రమాదం జరిగి తీవ్ర గాయాలు కాగా ములుగు రోడ్డు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్రమం లో బుధవారం ఇస్లావత్ తండా గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు గుగులోతు గణేష్ నాయక్ తదితరులు ఉన్నారు. అలాగే దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనికె కొమురయ్యకు గాయాలు కాగా లలిత ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండకు చెందిన దాసరి కుమారస్వామి (రైల్వే ఉద్యోగి) గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఈసందర్భంగా నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రాంచి చింతనెక్కొండ చైర్మన్ గటిక మల్లయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందించారు. ఆయనతో పాటు ఆసంఘం నాయకులు దబ్బెట నరసింహులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.



అభివృద్ధిలో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధిలో సంక్షేమ పథకాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపడంలో ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం టీఎన్జీవోస్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన డైరీ, క్యాలెండర్ 2025ను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ)లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీర బ్రహ్మాచారిలతో కలిసి ముఖ్యఅతిథిగ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విచ్చేసి డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు ముందున్నారని తెలిపారు. అలాగే చిన్న ఉద్యోగి నుండి పెద్ద ఉద్యోగి వరకు అందరూ కలిసి కట్టుగా మహబూబాబాద్ జిల్లాను ముందు వరుసలో ఉంచాలని, అలాగే జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ఉద్యోగులందరూ ఏ సమస్య ఉన్నా నా దగ్గరికి తీసుకురావాలన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వడ్డబోయిన శ్రీనివాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ పంపినాగ బ్రహ్మాచారి, అసోసియేట్ అధ్యక్షులు సునీల్ ట్రెజరర్ మైస రోహిత్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్లు రంజిత్, సురేష్, రమ్య, జాయింట్ సెక్రెటరీ సుభద్ర, యాకూబ్, జిల్లాలోని తాలూకా అధ్యక్షులు కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు, టీజీవో జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి కుప్ప ప్రసాద్, రాజశేఖర్, సునీల్, రాము, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆటంకాలు లేకుండా తాగునీటి సరఫరా చేయాలి

నవతెలంగాణ -నర్సంపేట



ఎలాంటి ఆటంకాలు లేకుండా త్రాగు నీటి సరఫరా చేయాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి సంధ్యారాణిఖఱ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది, వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో త్రాగు నీటి సమస్య రాకుండా అన్ని వార్డులకు రోజు తప్పించి రోజు సరఫరా చేయాలన్నారు. పారిశుద్ధ్యం నిర్మూలన, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై తెలుసుకున్నారు. ఆస్తి పన్ను వసూళ్లు ఈ నెల చివరి నాటికి పూర్తి స్థాయిలో వసూళ్లు చేయాలన్నారు. 2020 నాటికి రూ.1000 ఫీజు చెల్లించిన వారు తమ ప్లాట్ లకు పూర్తి ఫీజు చెల్లించి క్రమబద్ధీకరణ చేయించుకోవాలన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు ఫిర్యాదులపై వెంటనే సిబ్బంది స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ మేనేజర్ సంపత్, జేఏవో రజనీ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వీరాస్వామి, ఏఈ రాజేష్, టీపీఎస్ సంధ్యారాణి తదితర వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పరిశీలించారు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌ను మూయించారు. జిల్లాలో మొత్తం విద్యార్థులు 46 73 కాగా పరీక్షకు 4246 హాజరు కాగా 247 మంది గైర్హా జరయ్యారు. 91 శాతం హాజరు నమోదు అయింది.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కళాశాలలోని 133 మంది విద్యార్థులకు గానూ, ఏడుగురు గైర్హాజరవగా 126 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ ఎవీ నరేంద్రరాజు, డిపార్టుమెంట్ ఆఫీసర్ తులసీదాస్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తాహసిల్దార్ బి.విజయ, సీఐ రవి కుమార్ సందర్శించారు.

రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:

ఈ నెల 11వ తేదీన ఖమ్మంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని అ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జడ సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌డీ పార్టీ కార్యాలయం లో బుధవారం వీరభద్రం అధ్యక్షతన జరిగిన రవన్న సంతాప సభలో మాట్లాడారు. దేశంలో విప్లవం తీసుకురావాలనే ఉద్దేశంతో విప్లవద్యమంలోకి ప్రవేశించి 50 సంవత్సరాలుగా రహస్య జీవితంలో గడిపారని,తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, అదిలాబాద్ తదితర ప్రాంతాలలో విప్లవోద్యమాన్ని నిర్మించడంలో ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సక్రు రవి, వెంకన్న, మనోహర్, శంకర్, మాన్య రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

కెపాసిటర్లతో విద్యుత్ ఆదా

నవతెలంగాణ-గార్ల:



ప్రతి రైతు విధిగా కెపాసిటర్‌లు వాడటం వలన విద్యుత్ ఆదా అవుతుందని డివిజనల్ ఇంజనీర్ విజయ్ అన్నారు. మండలంలోని మర్రి గూడెం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించి నూతనంగా 100 కేవీట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గార్ల పట్టణంలో 43 సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్‌లు 100 కేవీఎ డీటీఆర్ ఛార్జ్ చేయడం జరిగిందని చెప్పారు. ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి జరుగుతుందని వినియోగదారులు విద్యుత్ సమస్య లపై అధికారులను కలువాలని, విద్యుత్ సమస్యలకు 1912 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని, మోటార్, స్టార్టర్‌ను రైతు విడిగా ఎర్తింగ్ చేయించుకోవాలన్నారు. కరెంటు ద్వారా చేపల వేట చేయడం వలన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎడిఈ రమేష్, ఎఈ మహేందర్ బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



సాగునీటి సమస్యలు తలెత్త డానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. మండలంలోని సోమవరపు కుంట తండా శివారులో ఆకేరు వాగు పరిధిలోని చెక్ డ్యాంలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేలా డబ్బులు దండుకునేలా ఆకేరు వాగులో చెక్ డ్యామ్‌లు నిర్మించారని, ఆ చెక్ డ్యామ్‌లు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయన్నారు. సాగునీరు రావడంలేదని గులాబీ నాయకులు ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని, వారి వైఫల్యం వల్లనే సాగునీటి సమస్య తలెత్తిందని రైతులు అర్థం చేసుకోవాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంపై బురద చల్లితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బానోతు సాగర్, బానోత్ వీరన్న, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పరామర్శ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇటీవల మరణించిన సముద్రాల వెంకటయ్య భార్య సముద్రాల భద్రమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను వారి కుమారులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, ధర్మారపు మహేందర్, బీరెల్లి మహబూబ్ రెడ్డి, గొడ్డలి నరసయ్య, బుచ్చిరెడ్డి అమిక్ ప్రవీణ్, ప్రశాంత్, వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండల ప్రాథమికోన్నత పాఠశాల చీకటాయపాలెంలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా, ఎంఈఓగా, డీఈవోగా విధులను నిర్వహించి వాళ్ళ అనుభవాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎంగా దేవిక, స్వాతి. ఎంఈవోగా శ్రావణి, శ్రీవిద్య, డీఈవోగా హన్సికలు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ.అబ్దుల్ రహమాన్ తెలిపారు. ఉపాధ్యాయులు శోభారాణి, లింగ, శ్రీనివాస్, యాకయ్య, రాములు, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పిల్లలందరికీ క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వరరాజు అన్నారు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆదేశానుసారం ఆరోగ్య విద్యా బోధకులు కె.వెంకటేశ్వర్ రాజు, పురుషోత్తం, అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇందిరానగర్ కాలనీలో వ్యాధి నిరోధకాల టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద పీడీఎంవో, దీనా ఆరోగ్య కార్యకర్త, రేణుక, మంగ, కళావతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుల్సం సుధాకర్‌కు డిప్యూటీ డీఎంహెచ్‌వో పరామర్శ..


నవతెలంగాణ-కొత్తగూడ



కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనుడు పుల్సం సుధాకర్ ఇటీవల ప్రమాదానికి గురికాగా ఇంటి వద్దనే ఉంటూ చికిత్సను తీసుకుంటున్నాడు. ఈక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కోరం క్రాంతి కుమార్ బుధవారం సుధాకర్ ఇంటికి వెళ్లి అతని ఆ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ రిపోర్ట్స్‌ను పరిశీలించి మెరుగైన వైద్యం కోసం ఐటీడీఏ ద్వారా హైదరాబాద్‌లోని హాస్పిటల్ కు పంపనున్నట్లు తెలిపారు. పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని పండ్లు అందజేశారు.. సుధాకర్ ఆరోగ్యం పరిస్థితిపై నివేదిక గౌరవ ప్రాజెక్ట్ అధికారికి సమర్పించనునట్లు డాక్టర్ కె. క్రాంతి కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో నరసింహ రావు సబ్ యూనిట్ ఆఫీసర్, మహేందర్ ప్రోగ్రాం మేనేజర్, ఓం ప్రకాశ్ మేల్, హెల్త్‌అసిస్టెంట్, సరిత, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశ సమ్మక్క, ఉపాధ్యాయులు కల్తీ ఎల్లయ్య, వాసం వీరస్వామి, తుర్స శ్రీరాములు, వాసం కిషంధర్, పూనెం పూర్ణ చందర్, కాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయురాలు గుమ్మడి లలిత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రధానో ఉపాధ్యాయులుగా, పీఇటీగా వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈకార్యక్రమ ఒక పండుగ లాగా నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, పాల్గొని విద్యార్థులను అభినం దించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతీ, మోహన్, రమేష్, రాధిక ,శంకరయ్య, శంకరయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ..

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు బాలుర, బాలికల, మాచర్ల, అయోధ్యపురం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని కేజీబీవీ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను బుధవారం ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, పభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపీనాథ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు అమెరికాలో ఉంటున్నటువంటి గూడూరు వాసి ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో పరీక్ష రాయడానికి గాను ప్యాడ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల గర్ల్స్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుజాత మేడమ్, అయోధ్య పురం కాంప్లెక్స్ ఇన్‌ఛార్జ్ హెడ్మాస్టర్ సయ్యద్ అలీ సార్, మచ్చర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంగీలాల్ గూడూరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సదాశివ సార్, బ్రాహ్మణపల్లి ఎస్‌వో సునీత మేడమ్ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



నవతెలంగాణ-తొర్రూర్

ప్రాథమిక దశనించే ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో సుమారు 60 మంది విద్యార్థులు బోధన, బోధ నేతర సిబ్బందిగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా బాధ్యతలు నిర్వహించారని, భవిష్యత్తులో కూడా తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, క్రమశిక్షణ పాటించాలని, బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా సనా ఐమన్, ఎంఈవోగా పవన్‌తేజ, ప్రధానోపాధ్యాయుడిగా చరణ్ తేజలు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు ఎస్.వీరస్వామి ఎ.బ్రహ్మానందరెడ్డి జడ్జీలుగా సీహెచ్.హైమావతి, సబిహాభాను, బి.సోమనాథరాజు, లింగమూర్తి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎం.రేణుకా దేవి, వందన, శంకర్ ఉపాధ్యాయులు చంద్రమౌళి, పి.శ్రీనివాస్, ఎం.వీరేశం, యాదవ రెడ్డి, యాకస్వామి, ప్రభాకర్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, జ్యోతి ఎం.విజయ ఎ.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతు లు అందజేశారు.

పోరాటాల్లో మహిళలు ముందుండాలి

నవతెలంగాణ-తొర్రూర్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటమే మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ పల్లె సోమక్క అన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు మహిళలపై జరుగుతున్న వివక్షత, దోపిడీ, పరువు హత్యలకు వ్యతిరేకంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు జరపాలని అన్నారు. తొర్రూర్‌లో బుధవారం పీవోడబ్ల్యూ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈకార్యక్రమంలో రాములమ్మ, సుగుణమ్మ, లక్ష్మీ, రాజమ్మ రమ, శ్రీలత, వెంకటమ్మ, స్వరూప, యాకమ్మ రాధ, ఎలేంద్ర, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

నవతెలంగాణ-బయ్యారం:

2025 మార్చి 9 న ఖమ్మం జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు మాట్లాడుతూ ఈ నెల 9 న జరిగే వర్ధంతి సభను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, బత్తుల ధనంజయ, గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న, గండు బుట్టయ్య, కృష్ణ, నాగయ్య, శ్రీను, జానీ, ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆశయాలను సాధిద్దాం

నవతెలంగాణ-తొర్రూర్

సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మార్చి 9న ఖమ్మంలో జరుగు 9వ వర్ధంతి సభ పోస్టర్స్ ను డివిజన్ కేంద్రం తొర్రూర్‌లో బుధవారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి9న ఖమ్మం చండ కృష్ణమూర్తి భవన్ లో జరుగు 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊడుగుల రాములు పాల్గొన్నారు.

మహిళలపై జరిగే దౌర్జన్యాలు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-బయ్యారం:

దేశంలో మహిళలపై రోజురోజుకు జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూకే పద్మ ఎండీ కవితలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని వెంకట్రాంపురంలో దొరన్న స్మారక భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈసదస్సులో వారు మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా నడుంబిగించి స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాడుతూనే మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను, హత్యలకు, వివక్షతలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళలకు పిలుపునిచ్చారు. ఈసదస్సులో కొండ సాయమ్మ సెగ్గం సుజాత, కొక్కు లక్ష్మి, లకం శోభ, సింగ్ విజయ, కన్నెబోయిన సుజాత, కిన్నెర కాశమ్మ, కమటం మంగమ్మ, చెట్టి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.